ప్రజాశక్తి

శుక్రవారం 8 ఆగష్టు 2025 | 8 పేజీలు

ప్రకాశం | బాపట్ల

సంఘాలకు చెక్కును అందజేస్తున్న మంత్రులు సవిత, స్వామి

చేనేతల జీవితాల్లో
వెలుగులు నింపటమే లక్ష్యం

- చేనేతల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది..
- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

ప్రజాశక్తి-చీరాల

చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపటమే చంద్రబాబు ఉద్దేశ్యమని, చేనేతల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలాశ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. జిల్లాలోని చీరాల నియోజకవర్గం, జాండ్రపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య నేతృత్వంలో నిర్వహించిన ఆత్మీయ చేనేత దినోత్సవ వేడుకల్లో మంత్రి స్వామితో కలసి మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేనేతల అభ్యున్నతి కోసం టీడీపీ ఆవిర్భావం నుంచి కషి చేస్తోందన్నారు. రాష్ట్రంలో చేనేతలకు పార్టీ ఆవిర్భావం నుంచి తమ ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తోందని మంత్రి సవిత అన్నారు. నేతన్నలు పడుతున్న కష్టాన్ని తీర్చేందుకు కూటమి ప్రభుత్వం ముందుంటుందని, ఎన్నికల హామీని నిలబెట్టుకుని నేతన్నలకు ఉచిత విద్యుత్ ప్రకటించామన్నారు. చేనేత కార్మికులు టిడిపి వైపే ఉన్నారని, చేనేతల పెద్ద దిక్కు ▶ 2లో

ముందుకు సాగని ఖరీఫ్

- కొనసాగుతున్న వర్షాభావం
- వేసవిని తలపిస్తున్న ఎండలు
- ఇప్పటివరకూ 13.39 శాతమే సాగు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఖరీఫ్ చేజారుతోంది. సీజన్ గడువు సమీపిస్తోంది. ఈ నెలాఖరుతో ఖరీఫ్ పంటల సాగు ముగియనుంది. సెప్టెంబర్ నుంచి రబీ మొదలుకానుంది. జూన్ నుంచే ఖరీఫ్ సీజన్ మొదలవుతుంది. అయితే గడిచిన మూడు నెలలుగా సరైన వర్షాల్లేవు. అడపాదడపా కురుస్తున్నాయి. పంటల సాగుకు సరిపడా వర్షం కురవలేదు. దీంతో ఖరీఫ్ పంటల సాగు ఆందోళనకరంగా మారింది. ఇప్పటివరకూ 13.39 శాతం విస్తీర్ణంలోనే వివిధ పంటలు వేశారు. అవి కూడా ఎండిపోతున్నాయి. ఒక వైపు వర్షాభావం కొనసాగుతోంది. మరో వైపు ఎండలు మండిపోతున్నాయి.

వాతావరణంలో సమతుల్యత లోపించడంతో ఎండల తీవ్రత పెరిగింది. పగటిపూట ఉష్ణోగ్రతలు 35 డిగ్రీలు ఉంది. అయితే దీని తీవ్రత 40 డిగ్రీలను తలపిస్తోంది. ఎండల దెబ్బకు సాగుచేసిన కొద్దిపాటి పంటలు కూడా ఎండుముఖం పట్టాయి. జూన్ నుంచీ ఇప్పటి వరకూ సరిగా వర్షాలు లేవు. జూన్‌లో 35.4 మి.మీ.ల లోటు ఉంది. జూలైలో సాధారణ వర్షపాతం కురిసింది.ఆగస్టులో సాధారణ వర్షపాతం 92 మి.మీ.లు ఉండగా ఇప్పటి వరకూ 5.7 మి.మీ.లు కురిసింది. ఈ నెలలో ఒక్క ఎకరం కూడా కొత్తగా సాగు కాలేదు. జిల్లాలో ఖరీఫ్‌లో 1,29,102 హెక్టార్లలో సాధారణ విస్తీర్ణం ఉండగా ఇప్పటివరకూ కేవలం 17,285 హెక్టార్లలోనే పంటలు స్వల్పంగా సాగయ్యాయి. గతేడాది ఇదే సమయానికి 26,709 హెక్టార్లలో వేశారు. ఈ ఏడాది మరీ ఆందోళనకరంగా ఉంది. వరి 581 హెక్టార్లు, సజ్జ 1377 హెక్టార్లు, మొక్కజొన్న 2688 హెక్టార్లు, కొర్ర 416, పెసర 126 హెక్టార్లు, మినుము 221 హెక్టార్లు, కంది 1208, నువ్వు 2467, ఆముదం 847, పత్తి 7121 హెక్టార్లలో వేశారు. వర్షం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. ఈ నెలాఖరులోపే ఖరీఫ్‌లో సాగుచేసే పంటలకు అవకాశం ఉంది. ఈ నెలలో వర్షాలు కురిస్తే కొంత మేరకు సాగు పెరిగే అవకాశం ఉంది. అయితే వర్షాల జాడ కనిపించడం లేదు. ఇతర రాష్ట్రాల్లో వరదలు వస్తున్నాయి. నదులకు ఎగువభాగాన కూడా వర్షాలు కురిశాయి. రిజర్వాయర్లు నిండాయి. వర్షాభావం కొనసాగితే రబీపైనా ప్రభావం ఉంటుంది. నీటి అవసరాలూ పెరుగుతాయి. మాగాణి సాగుకూ రైతులు సన్నద్ధమవుతున్నారు. ఇక బర్లీ పొగాకును నిషేధించారు. ప్రత్యామ్నాయ పంటలుగా ఏమి వేసుకోవాలనేదీ స్పష్టత లేదు. వర్షాభావం వల్ల ఖరీఫ్ సాగు మొత్తం అయోమయంలో పడింది.

కాలువల మరమ్మతులు
ఎప్పటికో.?

చెరుకుపల్లి వద్ద మరమ్మత్తులకు నోచుకోని ఆరేపల్లి డ్రైన్

- కూటమి ప్రభుత్వంలోనూ తీరని రైతుల కష్టాలు
- వర్షాల రాకతో అరకొరగా పనులు చేస్తున్న వైనం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రతి ఏటా తుఫాన్లు, భారీ వర్షాలు సంభవించిన సమయంలో ఎగువ ప్రాంతం నుంచి వచ్చే వరద నీరు జిల్లా పరిధిలో ఉన్న నల్లమడ, రొంపేరు, వేటపాలెం, ఈపురుపాలెం స్ట్రయిట్‌కట్‌లు, పేర్లి, తుంగభద్ర, కొల్లిమర్ల లాంటి పెద్ద డ్రయిన్లతో పాటు పలు చిన్నపాటి డ్రయిన్ల ద్వారా సముద్రంలో కలవాల్సి ఉంది. పూడికలు తీయక వరదనీరు మురుగు కాలువల ద్వారా వేగంగా ప్రవహించి సముద్రంలో కలిసే వీలు లేకపోవడంతో పంటలు నీట మునిగి రైతులు నష్టపోతున్నారు. జిల్లా పరిధిలో ఉన్న అతి పెద్ద, చిన్న డ్రైన్లు సంవత్సరాల తరబడి మరమ్మతులకు నోచుకున్న పరిస్థితి లేకపోవడంతో సదరు డ్రైన్లు అన్నీ గుర్రపు డెక్క, జమ్ము, ముళ్ల పొదలతో నిండి ఉంటున్నాయి. కాలువలు పూడి పోయి ఉంటున్నాయి. ఈ కారణంగా మురుగునీటి పారుదల లేక పంటలు నీట మునుగుతున్నాయి.

ఎగువ ప్రాంతంలో ఏ జిల్లాల లోనూ లేని డ్రైనేజి డివిజన్ కార్యాలయాలు, ఇఇలు డిఇలు, ఎఇలు, సిబ్బందితో కూడిన వ్యవస్థ బాపట్ల జిల్లాలో ఉంది. కానీ ఏళ్ల తరబడి డ్రైన్ల మరమత్తులకు నిధులు కేటాయింపులు లేని కారణంగా అంతిమంగా రైతులు నష్టపోతున్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో అయినా సకాలంలో అన్ని పంట కాలువలు, మురుగు కాలువల మరమ్మతులు పనులు వేసవిలో చేపట్టి పూర్తి చేస్తారని రైతుల దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం లభిస్తుందని అందరూ భావించారు. కానీ ప్రభుత్వాలు మారినా రైతుల కష్టాలు తీరడం లేదు.

సాధారణంగా వేసవి కాలంలోనే అన్ని పంట కాలువలు, మురుగు కాలువల మరమ్మతులు చేపట్టాల్సి ఉంది. ఇందుకోసం సంబంధిత శాఖల ఇంజనీరింగ్ అధికారులు ముందుగానే ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపుతారు. ప్రభుత్వం నుంచి అనుమతులు వస్తే టెండర్లు పిలిచి పనులు చేపట్టడం జరుగుతుంది. కానీ ప్రతి ఏటా ప్రతిపాదనలు అయితే వెళుతున్నాయి గానీ సకాలంలో నిధులు మంజూరు కాకపోవడంతో పనులు చేపట్టలేని పరిస్థితి ఉంటోంది. ఒకవేళ టెండర్లు పిలిచి పనులు చేపట్టాలన్నా గత ఐదేళ్ల అనుభవాల దృష్ట్యా కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. నిధుల మంజూరు, టెండర్ల ప్రక్రియ జాప్యం జరిగి వ్యవసాయ సీజన్ ప్రారంభం అయ్యాక పనులు అరకొరగా జరిగేవి. గత వైసిపి ప్రభుత్వ హయాం అంతటా ఇదే పరిస్థితి కొనసాగింది. ప్రభుత్వం మారిన నేపథ్యంలో గతంలో లాగా కాకుండా మురుగు కాలువల మరమ్మత్తుల పనులు సకాలంలో జరుగుతాయని రైతులు ఆశించారు. కానీ వేసవికాలం ముగిసి.. ఖరీఫ్ ప్రారంభమయ్యి.. రైతులు పంట సాగు పనులు చేపట్టినా ఇంతవరకు డ్రైన్ల ఆధునీకరణ పనులు పూర్తి కాలేదు. చీరాల డ్రైనేజి డివిజన్‌లో చేరి ఉన్న పర్చూరు, చీరాల, బాపట్ల నియోజకవర్గాల పరిధిలోని డ్రైన్ల మరమ్మత్తుల కోసం రూ.4 కోట్లా 91 లక్షల ▶ 2లో

మిరప విత్తనాల్లో
నాణ్యత డొల్ల.!

- పేరున్న కంపెనీలు సైతం మోసం.?
- రైతుల్లో ఆందోళన.!

నర్సరీ ట్రేలలో మొలకెత్తని మిరప విత్తనం

కలాస్ కంపెనీకి చెందిన మిరప విత్తన ప్యాకెట్

ప్రజాశక్తి-మార్కాపురం

ఆరుగాలం శ్రమించి, రాత్రనకా... పగలనకా... వ్యవసాయంలో పెట్టుబడులు పెట్టి మునిగి తేలుతున్న రైతన్నలనూ విత్తన కంపెనీలు మోసం చేస్తున్నాయి. విత్తనం నుంచి మొదలుకొని పంట దిగుబడులు విక్రయించే వరకు రైతులు మోసాలకు గురవుతూనే ఉన్నారు. తాజాగా ఓ పేరున్న కంపెనీ మిరప విత్తనాలతో కొందరు రైతన్నలు మోసపోయారు. కొనుగోలు చేసి నాటిన విత్తు మొలకెత్తలేదు. దీంతో కొందరు రైతులు ఇదేమిటని ఆధారాలతో ప్రశ్నించడంతో మరోసారి విత్తనాలు అందజేసింది. మోసం విషయాన్ని వెలుగులోకి రాకుండా కంపెనీ యాజమాన్యం జాగ్రత్త పడటం గమనార్హం.

మార్కాపురం డివిజన్‌లో వాణిజ్య పంటల్లో ప్రధానంగా మిరప సాగుబడి జరుగుతోంది. ప్రస్తుతం మిరప దిగుబడులకు గిట్టుబాటు ధర లేకపోయినా అలవాటు పడిన రైతులు మిర్చి పంటను మళ్లీ సాగుకు ఉపక్రమించారు. గిట్టుబాటు ధర లేని ఫలితంగా మిరప సాగు విస్తీర్ణం ఈ ఏడాది గణనీయంగా తగ్గనుంది. మిరప సాగుపై ఆసక్తి కలిగిన రైతన్నలు దిగుబడి సమయానికి గిట్టుబాటు ధర లభిస్తుందనే ఆశతో కొందరు ఆసక్తి కనబరిచారు. రైతులు కూడా పేరున్న కంపెనీ విత్తనాలు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. కంపెనీలో జరిగే మోసాన్ని మాత్రం గుర్తించక నష్టపోవడం రైతన్నల వంతైంది. మిరపలో 'కలాస్' కంపెనీకి చెందిన 'బంగారం' రకం (ఎఫ్1 హైబ్రిడ్ చిల్లి) ▶ 2లో

చేనేతల జీవితాల్లో వెలుగులు నింపటమే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

చంద్రబాబు అయితే ముద్దుబిడ్డ లోకేష్ అని అన్నారు. చీరాల ప్రాంతంలో చేనేత ఉత్పత్తుల అమ్మకాల కోసం డిజిటల్ మార్కెటింగ్ ఫ్లాట్‌ఫారం ఏర్పాటు చేస్తామని చెప్పారు. చేనేత రంగ అభివృద్ధికి రేయింబవళ్ళు కృషి చేస్తున్నట్లు చెప్పారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేతలకు మేలు కలిగేలా నాలుగు పథకాలకు సీఎం చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారన్నారు. ఉచిత విద్యుత్ పథకం ద్వారా ఏడాదికి మగ్గాలపై నేత నేసే నేతన్నలకు రూ.15 వేలు, మర మగ్గాలపై ఆధారపడిన వారికి రూ.32 వేలు ఆదా అవుతుందన్నారు. నేతన్న భరోసా పథకం ద్వారా ఏడాదికి రూ.25 వేలు అందజేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారన్నారు. చేనేత వస్త్రాలపై 5 శాతం రీయింబర్స్‌మెంట్ అందజేయనున్నట్లు తెలిపారు. త్రిఫ్ట్ నిధులు మంజూరు చేశామన్నారు. ఇప్పటికే 50 ఏళ్ల నిండిన 93 వేలకు పైగా నేతన్నలకు రూ.4 వేల పెన్షన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చీరాల నియోజకవర్గంలోని స్వయం సహాయక బందాలకు రూ.10 కోట్ల చెక్కును మంత్రులు సవిత, డోలా బాలవీరాంజనేయ స్వామి అందజేశారు. సభలో కలెక్టర్ వెంకటమురళి, ఆప్కో ఛైర్మన్ హేమలత, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, వేగేశన నరేంద్రవర్మ, ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, మార్కెటింగ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మి, బాపట్ల బాపుడా ఛైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు, పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అధిక సంఖ్యలో చేనేతలు పాల్గొన్నారు.

కాలువల మరమ్మతులు ఎప్పటికో.?

(మొదటిపేజీ తరువాయి)

నిధులు మంజూరయ్యాయి. 137 పనులు చేపట్టారు. సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరిగిన నేపథ్యంలో రూ.5 లక్షల లోపు పనులను ఎలాంటి టెండర్లు లేకుండా సంఘాలకు కట్టబెట్టారు. ఇలా 37 పనులు చేపట్టారు. కొన్ని పనులకు టెండర్లు పిలిచారు. కానీ ఖరీఫ్ సీజన్ ప్రారంభమయి, వర్షాలు కురవడం, ఎగువ నుంచి వరదనీరు రాక మొదలయినా డ్రైన్ల మరమ్మత్తుల పనులు పూర్తి కాలేదు. ఇప్పటివరకు చిన్న పనులు 35 పూర్తయ్యాయని, మరో 86 పనులు వివిధ దశల్లో ఉన్నాయని, 14 పనులు చేపట్టాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు. అయితే ఏ పనికి కూడా ఇంతవరకు బిల్లులు మంజూరు అయిన పరిస్థితి లేదు. సాగునీటి సంఘాల వారే ఎదురు పెట్టుబడి పెట్టి పనులు చేపట్టారు. బిల్లులు త్వరలో వస్తాయన్న ధీమాలో ఉన్నారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో టెండర్ల ద్వారా పిలిచిన పనులు, కొంత మేర అయిన పనులు పూర్తి అయ్యే పరిస్థితి కనిపించడం లేదు. ఈ కారణంగా ఈ వ్యవసాయ సీజన్‌లో కూడా రైతులకు వరద ముప్పు గండం ఉన్నట్లుగానే భావించాల్సి వస్తుంది.

ప్రతి ఏటా పంటలను నష్టపోతున్న రైతులు

గత వైసిపి ప్రభుత్వ హయాం నుంచి డ్రైన్లకు సకాలంలో మరమ్మతులు చేయించిన పరిస్థితి లేదు. మరమ్మతుల పనులు వేసవిలో చేపట్టి సకాలంలో పూర్తి చేస్తే రైతులకు మేలు జరుగుతుంది. కానీ ప్రతి ఏటా వేసవిలో కాకుండా వర్షాలు కురిసి పంట కాలువలకు నీరు విడుదల చేసే నాటికి కూడా పనులు పూర్తవుతున్న పరిస్థితి ఏనాడూ లేదు. ఈ ఏడాది కూడా అదే పరిస్థితి ఉంది. అరకొరగా పనులు చేయడం, వరదలు వస్తే పంట పొలాలు మునిగిపోవడం పరిపాటి అయ్యింది. గతేడాది సెప్టెంబర్ నెలలో సంభవించిన భారీ వర్షాల కారణంగా పంటకాలువలు, మురుగుకాలువలు దెబ్బతిన్నాయి. అప్పట్లోనే జిల్లాలో మైనర్ కాల్వలపై 119 మరమ్మతు పనులకు రూ.10.68 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. పంట కాల్వల మరమ్మతు పనులు, పూడికతీత పనులు చేయడానికి 454 పనులు గుర్తించారు. వరద ప్రభావంతో దెబ్బతిన్న పంట కాల్వలకు తాత్కాలిక మరమ్మతులు చేయడానికి 148 పనులు గుర్తించారు. పనులు చేపట్టేందుకు నిధులు కూడా మంజూరయ్యాయన్నారు. కానీ పనులు చేపట్టిన దాఖలాలు లేదు. ఇప్పుడు అదే పరిస్థితి. వేసవిలో పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేయలేకపోయారు. నిధుల మంజూరులో విపరీత జాప్యం కారణంగా ఎక్కడ పనులు పూర్తవుతున్న పరిస్థితి లేదు. దీంతో రైతులకు కష్టాలు, పంటనష్టాలు తప్పేలా లేవు. ప్రజాప్రతినిధులు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నిధులు రప్పించి కాలువల మరమ్మతు పనులు పూర్తి చేసి రైతులను ఆదుకోవాల్సి ఉంది.

ఉచితంగా కంది విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి పొదిలి

ఎల్ఆర్‌జి – 52 రకం కంది విత్తనాలతో రైతులకు లాభదాయకమని దర్శి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. పొదిలి మండలం మల్లవరం సచివాలయం పరిధిలోని అక్కచెరువు గ్రామంలో ఆదర్శ అపరాల గ్రామ పథకం క్రింద రైతులకు ఎల్ఆర్ జి–52 (అమరావతి) కంది రకం విత్తనాలను గురువారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ జి. రమేష్ మరియు సేద్య విభాగం శాస్త్రవేత్త, డాక్టర్. టి. వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఎల్ఆర్‌జి – 52 కంది రకం పంట కాలం 160–170 రోజులని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొదిలి ఎఒ దేవి రెడ్డి శ్రీనివాస రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

మిరప విత్తనాల్లో నాణ్యత డొల్ల.!

(మొదటిపేజీ తరువాయి)

మేటిగా ఉంది. గతంలోనూ దిగుబడితో పాటు నాణ్యతలో ఇతర రకాలతో పోటీ పడింది. రైతులు కూడా కలాస్ కంపెనీకి చెందిన బంగారం రకం విత్తనాలు ఎంపిక చేసుకున్నారు. ఆ కంపెనీకి చెందిన కిలో విత్తనాలు రూ.50 వేలకు మార్కెట్‌లో విక్రయిస్తున్నారు.

మార్కాపురం డివిజన్‌లోని పెద్దారవీడులో కొందరు రైతులు కలాస్ కంపెనీకి చెందిన బంగారం రకం విత్తనాలు కొనుగోలు చేశారు. పది గ్రాముల విత్తనాల ప్యాకెట్ రూ.500 చొప్పున కొనుగోలు చేయడం జరిగింది. ఈ లెక్కన ఆ గ్రామంలో ఒకటి కాదు రెండు కాదు 107 ప్యాకెట్లు కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన రైతులందరూ సమీప నర్సరీలలో కాంట్రాక్ట్ పద్ధతిలో విత్తు నాటుకున్నారు. కానీ విత్తు మాత్రం మొలవలేదు. ఒకటీ రెండు ప్యాకెట్లు ఇలా జరిగిందంటే విత్తు నాటడంలో లోపం ఉందనుకోవచ్చు. అక్కడ రైతులు కొనుగోలు చేసిన 107 ప్యాకెట్ల పరిస్థితీ ఇదే.. విత్తు మొలకెత్తక పోవడంతో ఓ వైపు అదును దాటిపోతోందని, మరో వైపు పెట్టిన పెట్టుబడి వృథా అయిందని ఆందోళనకు గురయ్యారు. కొనుగోలు చేసిన సందర్భంలో తీసుకున్న బిల్లుల ఆధారంగా కంపెనీ దొరికిపోయింది. రైతులు ఏకం కావడంతో కంపెనీ యాజమాన్యం దిగొచ్చింది. ఆందోళన చేయొద్దు అంటూ బతిమాలుకుంది. మొలకెత్తని విత్తనాలకు బదులుగా మేలు రకం విత్తనాలను ఉచితంగా అందజేస్తామని చెప్పింది. విత్తన కంపెనీ డీలర్లతో ఉన్న మొహమాటం కొద్దీ రైతులు ఆందోళన విషయంలో వెనక్కి తగ్గారు. ఈ విధమైన మోసాలు విత్తనం దగ్గర నుండి వ్యవసాయ రంగంలో జరుగుతోందని, వ్యవసాయ శాఖ అధికారులు నిఘా పెంచాలని పలువురు రైతన్నలు విజ్ఞప్తి చేస్తున్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని సెంటినరీ బాప్టిస్ట్ (ఎస్‌బిబిఓక్య బాప్టిస్) చర్చి నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కటికల చార్లెస్, కార్యదర్శిగా విడదల ప్రసంగి, కోశాధికారిగా కటికల కిరణ్‌కుమార్ ఎన్నికయ్యారు.

మహారాజశ్రీ గాజువాక ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S NO 492/2023 IN I.A 569/2025

పిటీషన్ :
ఎరబాల మధుబాబు ...వాది
అంద :
దేవేళ్ల నరేంద్రబాబు మరి ఒకరు ...ప్రతివాదులు.

దావా సమను

2వ ప్రతివాది:- దేవేళ్ల భవాని భర్త నరేంద్రబాబు. హిందూ, D.No.3-437, కృష్ణానగర్,మోటుపల్లి గ్రామం, చిన్న గంజాం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో పై కోర్టు వారు పంపించిన సమన్లు మీరు అందుకోనందున, సదరు కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **తే.29-8-2025 ది** వాయిదా వేసి ఉన్నారు. కావున ఆరోజు **ఉదయం 10.30 నిమిషములకు** మీరు స్వయముగా గాని లేక మీ తరువున లాయర్ గారు గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై నెంబర్ దావా తీర్మానించబడును.

By Court Order
ఒమ్మి సన్యాసిరావు.
అడ్వకేట్, AP హైకోర్టు.
అనకాపల్లి. Cell: 9491206627.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, ఒంగోలు

O.S No : 143/2011
in
FDP : 839/2023

Between :-
కొచ్చర్ల వెంకటకృష్ణ మరియు ఇతరులు..పిటీషనర్లు
V/s
గొల్లా సుబ్బారావు(లేటు) మరియు ఇతరులు ..రెస్పాండెంట్

నోటీసు

To
R4) బూరగ వెంకాయమ్మ, w/o అంకమ్మరావు హిందూ, కూలీ, R/o నేలటూరు గ్రామము, మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా

పై నెంబరు కేసులో గౌరవనీయులైన పై కోర్టు వారు, మీకు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపినను తీసుకొనక జాప్యము చేయుచున్నందున, మీ నోటీసు నిమిత్తము పైకోర్టువారు పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు ఆర్డరు చేసినారు. కావున, మీరు ది.29-08-2025, వాయిదా రోజున ఉదయం 10:30 ని.ల సమయంలో, పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచవలసినది. లేని యెడల మీ పరోక్షమున కేసు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేది : 29-08-2025 ఇట్లు
చావలి రమేష్‌బాబు
పిటీషనర్లు తరపు న్యాయవాది
ఒంగోలు

డాక్యుమెంట్ పోయినది

వీరపనేని కాశీ అన్నపూర్ణ, భర్త (లేటు) నాగేశ్వరరావు డోర్ నెం.6-492/2/1, జయప్రకాష్ కాలనీ, వెంకటేశ్వర బి.ఇ.డి కాలేజ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా నివాసం ఉంటున్నాను. నా ఆస్తికి సంబంధించిన కైకలూరు సబ్ రిజిస్ట్రార్ కాపిన ఒరిజినల్ రిజిస్టర్ దస్తావేజు నెం.1653/1978, PDCC బ్యాంకు, హెడ్ పోస్ట్‌ఆఫీసు ఎదురుగా, ఒంగోలు ఆటోలో ప్రయాణిస్తుండగా మార్గమధ్యలో పోయినది. కావున ఒరిజినల్ దస్తావేజు ఎవరికైనను దొరికిన యెడల మా చిరునామాకు తెలియజేయవలసినదిగా కోరుతున్నాము.

ఇట్లు... **వీరపనేని కాశీ అన్నపూర్ణ, భర్త (లేటు) నాగేశ్వరరావు**
జయప్రకాష్ కాలనీ, వెంకటేశ్వర బి.ఇ.డి కాలేజ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, సెల్ : 9581456313

ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి

నాగులుప్పలపాడు మండలం తిమ్మసముద్రం గ్రామానికి చెందిన కాకుమాను ఆశాప్రియ భర్త సుగుణరావుకు చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి ఆశాప్రియ తండ్రి మెడబలిమి శ్యాం ప్రసాద్ గారి యొక్క ఆస్తి చీరాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని యొక్క డాక్యుమెంట్స్ 499/2001 మరియు 60/1992 నెంబర్ల గల ఒరిజినల్ డాక్యుమెంట్లు ఒంగోలు ఆర్టీసీ డిపో నుండి మారుతి నగర్‌కు ఇల్లు మారే క్రమంలో వెతుకుచుండగా పోయినవి ఎంత వెతికినా కనిపించలేదు కావున దొరికిన వారు ఈ క్రింద అడ్రస్ కు సమాచారం ఇవ్వగలరు

కాకుమాను ఆశాప్రియ
Cell : 9490689608

మహారాజశ్రీ మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. 323/2020

యక్కలి వెంకటసుబ్బయ్య .... వాది
వర్సెస్
యేరువ అంజిరెడ్డి ...... ప్రతివాది

టు, అడ్రసు:
యేరువ అంజిరెడ్డి, తండ్రి: లేట్ నాగిరెడ్డి, వయసు: 55 సం॥లు, హిందూ, వ్యాపారం, కురిచేడు గ్రామం, కురిచేడు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావా మీపై దావా పరిహారం కోరుతూ వాది దాఖలు చేసిన దావాలో మీరు దావా సమన్లు తీసుకొనక తప్పించుకుని కాలాయాపన చేయుచున్నందున పై దావాలో మీరు కోర్టు ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనుటకు కోర్టు వారు 20-08-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున సదరు తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా గానీ, అడ్వకేట్ గారి ద్వారా గానీ పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
వాయిదా: 20-08-2025
గుమ్మా వెలుగొండయ్య
అడ్వకేట్, మార్కాపురం
సెల్: 9247230531.

వేలం ప్రకటన

మహారాజశ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP No : 31/2024
in
O.S No : 177/2017

Between :-
నేలవల్లి వెంకట సుబ్బయ్య ....DHR
V/s
యెనికపాటి రంగనాయకులు ....JDR

పైనెంబరు EP లోని JDR వద్ద నుండి రావలసిన Decree బాకీని రాబట్టు కొను నిమిత్తం, EP షెడ్యులు దాఖలా స్థిరాస్తిని, పర్చూరు సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో ది.21-08-2025న ఉదయం 10:30 ని.ల నుండి సాయంత్రం 5 గంటలలోగా బహిరంగ వేలము వేయుదురు, వేలం నందు పాల్గొనదలచిన వారు పైతెల్పిన తేదీన పై కోర్టునందు హాజరుఅయి షరతులకులోబడి వేలంలో పాల్గొనవచ్చును అని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

షెడ్యూలు

Bapatla Disterict - Old prakasam (Dist) - inkollu SRO-Inkollu Mandal - Koniki Village - SNO-141/2A-an Extent of Ac 1-27 Cents of Dry Land - there in belonged to JDR Bounded by
East : Land belonged to Annem Venkayamama
South : Land belonged to Annem Venkateswarlu
West : Land belonged to Somala hanumantharao & others
North : Land belonged to cherukuri Seshachalam.
DHR Valeue Rs 5,00,000/-
Amin Valuee Rs- 11,00,000/-
SRO Value Rs 6,60,000/-
వేలం తేది : 21-08-2025
ఫరదర్ హియరింగ్ : 28-08-2025

ఇట్లు
కొల్లా నరేంద్ర కుమార్
DHR తరుపు న్యాయవాది,పర్చూరు
Cell No:- 94406 38201

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda **బ్యాంక్ ఆఫ్ బరోడా**

బాపట్ల బ్రాంచి, 12-4-11, చదల వీధి, (ఆంజనేయ స్వామి గుడి వీధి), బాపట్ల, బాపట్ల జిల్లా, ఏపి-522101

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం

ఋణగ్రహీతలు: 1. మెస్సర్స్ పి.ఆర్.కె సీ ఫుడ్స్, (ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ మోపిదేవి వెంకటేశ్వరరావు), డి.నెం.24-36, గోకర్ణమఠం, నిజాంపట్నం, బాపట్ల జిల్లా, ఏపి-522314. **2. శ్రీ మోపిదేవి వెంకటేశ్వరరావు,** (మెస్సర్స్ పి.ఆర్.కె సీ ఫుడ్స్ యొక్క ప్రొప్రయిటర్), తండ్రి: శ్రీ లేట్ కోటేశ్వరరావు, డి.నెం.24-36, గోకర్ణమఠం, నిజాంపట్నం, బాపట్ల జిల్లా, ఏపి-522314. **హామీదారులు: 1. శ్రీమతి మోపిదేవి జయలక్ష్మి,** భర్త: శ్రీ లేట్ కోటేశ్వరరావు, డి.నెం. 24-36, గోకర్ణమఠం, నిజాంపట్నం, బాపట్ల జిల్లా, ఏపి-522314. **2. శ్రీమతి అందరాజు నాగలక్ష్మి,** భర్త: శ్రీ అందరాజు వీరాంజనేయులు, డి.నెం.24-96, గోకర్ణమఠం, నిజాంపట్నం, బాపట్ల జిల్లా, ఏపి-522314. **3. శ్రీ మోపిదేవి వెంకటేశ్వరరావు,** (మెస్సర్స్ పి.ఆర్.కె సీ ఫుడ్స్ యొక్క ప్రొప్రయిటర్), తండ్రి: శ్రీ లేట్ కోటేశ్వరరావు, డి.నెం.24-36, గోకర్ణమఠం, నిజాంపట్నం, బాపట్ల జిల్లా, ఏపి-522314. **4. శ్రీ మోపిదేవి రాము,** తండ్రి: శ్రీ లేట్ కోటేశ్వరరావు, డి.నెం.24-36, గోకర్ణమఠం, నిజాంపట్నం, బాపట్ల జిల్లా, ఏపి-522314. **5. శ్రీ మోపిదేవి శ్రీనివాసరావు,** తండ్రి: శ్రీ లేట్ కోటేశ్వరరావు, డి.నెం.24-36, గోకర్ణమఠం, నిజాంపట్నం, బాపట్ల జిల్లా, ఏపి-522314. **6. శ్రీమతి పీత లక్ష్మి శ్రీనివాస్,** భర్త: శ్రీ పీత శ్రీనివాసరావు, డి.నెం.6-10-63, శృంగారపురం, బాపట్ల జిల్లా, ఏపి-522101. **7. శ్రీమతి ఒడుగు నిర్మల,** భర్త: శ్రీ ఒడుగు జయరామ్, డి.నెం. 41-1/14-16, రణధీర్ నగర్, కృష్ణలంక, విజయవాడ అర్బన్, కృష్ణాజిల్లా, ఏపి-520013.

విషయము: బ్యాంక్ ఆఫ్ బరోడా, బాపట్ల బ్రాంచ్ వారు మీకు మంజూరు చేసిన ఆర్థిక సహాయం - ఓవర్ డ్రాఫ్ట్-52310400000040 కి చెందిన అసలు మరియు వడ్డీ, మొదలగునవి చెల్లించడంలో మీరు విఫలం అయినారు.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్ పోస్ట్ ద్వారా **తేదీ. 05-06-2025** న మీకు తిరుగు రసీదుతో కూడిన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. కానీ సదరు నోటీసు బట్వాడ కానందున తపాలా శాఖ వారిచే బ్రాంచికు తిరిగి వచ్చినందున ఈ పత్రికా ప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది, మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ **తేది.03-12-2024** నుండి నిరర్థక ఆస్తిగా (ఎన్‌పిఏ) పరిగణింపబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు **ది. 03.06.2025** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం: **రూ. 35,71,978.89** (అక్షరాలా ముప్పై ఐదు లక్షల డెబ్బై ఒక్క వేల తొమ్మిది వందల డెబ్బై ఎనిమిది రూపాయల ఎనభై తొమ్మిది పైసలు మాత్రమే) మరియు **ది. 04-06-2025** నుండి వడ్డీ మరియు ఛార్జీలు, ఇతర ఖర్చులు, మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (13) నియమాను సారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి బ్యాంక్ ఆఫ్ బరోడా వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకం, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం జారీ చేయబడినది.

ఆస్తి వివరములు:

సెక్యూరిటీ అగ్రిమెంట్ వివరాలు మరియు తనఖా పెట్టిన ఆస్తి వివరాలు మొత్తం ఏరియాతో కలిపి మరియు హద్దులు క్రింది విధంగా: గుంటూరు జిల్లా, మంతెనవారిపాలెం సబ్ జిల్లా, నిజాంపట్నం గ్రామం, గోకర్ణమఠం, నిజాంపట్నం మండలం, సర్వే.నెం.299/4, 299/5 లో విస్తీర్ణం ఎకరా 0.16 సెంట్ల స్థలం మరియు అందులో అసెస్మెంట్ నెం. 4955, డోర్.నెం. పాత నెం.24-36, క్రొత్త నెం.25-144తో ప్లింత్ ఏరియా 82 చ.సెంటీ మీటర్లు గల ఆర్‌సిసి ఏసి షీట్ గ్రౌండ్ ఫ్లోర్ నివాస భవనము **హద్దులు: తూర్పు:** మొదుగు వెంకట నారాయణ గారి స్థలం, **పడమర:** బొమ్మిడి నరసింహం గారి స్థలం, **ఉత్తరం:** మొదుగు రోశయ్య మరియు ఇతరులు, **దక్షిణం:** సర్వార్ రోడ్డు. పై హద్దులలో విస్తీర్ణం 775 చ.గ.ల స్థలం తో పాటు అందు గల ఆర్‌సిసి రూఫ్ షీట్ గ్రౌండ్ ఫ్లోర్, నిర్మాణాలు, సౌకర్యాలు అందులో అన్ని సౌలభ్యలతో సహా.

తేదీ: 05-06-2025 అధీకృత అధికారి
ప్రదేశము: బాపట్ల బ్యాంక్ ఆఫ్ బరోడా

అర్జీదారులు కోరిన సమాచారం ఇవ్వాలి

ప్రజాశక్తి-మద్దిపాడు

సమాచార హక్కు చట్టం ద్వారా అడిగిన సమాచారాన్ని అర్జీదారులకు నిర్ణీత సమయంలోపు ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శి నాదెండ్ల రాధ అన్నారు. మండల పరిధిలోని దొడ్డవరప్పాడు పంచాయతీ కార్యాలయంలో గురువారం సమాచార హక్కు చట్టంపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాధ మాట్లాడుతూ ఎవరైనా అర్జీదారుడు సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేస్తే 30 రోజుల లోపల సదరు సమాచారాన్ని ఇవ్వాలన్నారు. సరైన సమయానికి అర్జీదారులకు వివరణ పంపకపోతే ఇబ్బందులు ఎదుర్కొంటామని ఈ సందర్భంగా చెప్పారు. సమాచార చట్టంలోని సెక్షన్లను ప్రతి ఒక్కరూ కచ్చితంగా తెలుసుకోవాలన్నారు. సమాచార హక్కు చట్టం సామాన్యుల పాలిట ఒక ఆయుధమని ప్రజలందరూ సక్రమమైన పద్ధతిలో దీనిని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముల్లూరి మురళి, సిబ్బంది నీలిమ, సాయిచంద్, హేమలత, స్వాతి, అంకమ్మ, సతీష్, అనుషారాణి, రాంబాబు, తరుణ్, శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

ప్రజాశక్తి-పామూరు

28వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా నాయకులు సయ్యద్ మౌలాలి అన్నారు. గురువారం ప్రజా నాట్య కళా మండలి ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్.రామకృష్ణ, ఎస్.గురప్పా, ఏ.శంకరయ్య ఆధ్వర్యంలో మహాసభలను జయప్రదం చేయాలని ప్రచార కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఈ జాతలో జె.నాగరాజు, అనంతలక్ష్మి, డప్పు బద్రి, డప్పు శ్రీనివాసులు, డప్పుల సులోచన, ఇతర కళాకారులు గ్రామ ప్రజలను ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ మౌలాలి, పోతుల ప్రభాకర్, ఆకుల మోహన్ రావు, వజ్రాల సుబ్బారావు, మహేష్, సిపిఐ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీపై దాడి

రేషన్ డీలర్ భర్తపై కేసు నమోదు

ప్రజాశక్తి-దొనకొండ

రేషన్‌షాపు తనిఖీ విధుల్లో ఉన్న ఎన్‌పోర్స్‌మెంట్ డిప్యూటీ తహశీల్దార్ రాధాకృష్ణపై రేషన్‌డీలర్ భర్త కర్రలు, రాళ్లతో దాడి చేసిన సంఘటన బుధవారం రాత్రి మండలంలోని నరసింహనాయునిపాలెం గ్రామంలో చోటుచేసుకుంది. అందిన వివరాల మేరకు.. నరసింహనాయునిపాలెం రేషన్ షాపులో తక్కువశాతం రేషన్ పంపిణీ జరగటంతో ఎన్‌పోర్స్‌మెంట్ డిటి రాధాకృష్ణ, వీఆర్వో హుస్సేన్‌లు తనిఖీ నిమిత్తం వెళ్లారు. ఆ సమయంలో డీలర్ రమాదేవి సమక్షంలో రికార్డులు తనిఖీలు చేస్తుండగా కందిపప్పులో వ్యత్యాసంను గుర్తించారు. లోతుగా విచారిస్తుండగా రేషన్‌డీలర్ భర్త పిచ్చిరెడ్డి అన్నీ సక్రమంగా ఉన్నా కావాలని తనిఖీ చేస్తావా అంటూ డిటీపై రాళ్ళు, కర్రలతో దాడి చేశాడు. డిటీ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ త్యాగరాజు ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆటంకం కల్పించాడనే నేరంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు డిటీ రాధాకృష్ణ తనపై దాడిచేసిన డీలర్ భర్త పిచ్చిరెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డిలకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

జెసి గోపాలకృష్ణకు ఫిర్యాదు చేస్తున్న డిటీ రాధాకృష్ణ

సిపిఎం కార్యాలయ కార్యదర్శి అమీర్‌కు మాతృవియోగం

నివాళులర్పించిన సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

సిపిఎం ప్రకాశం జిల్లా కార్యాలయం, సుందరయ్య భవన్ ఆఫీసు కార్యదర్శి కామ్రేడ్ ఎస్.కె.అమీర్ మాతృమూర్తి షేక్ కాశింబీ (85) గురువారం మృతి చెందారు. వారి స్వగ్రామం హనుమంతునిపాడు మండలం దొడ్డి చింతలలో కాశింబీ భౌతిక కాయాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్.కె.మాబు, కార్యదర్శి వర్గ సభ్యులు జీవి.కొండారెడ్డి, సయ్యద్ హనీఫ్, చీకటి శ్రీనివాసరావు, సిపిఎం సీనియర్ నాయకులు వై.సిద్దయ్య, జాలా అంజయ్య, కనిగిరి, పామూరు, హెచ్.యం.పాడు, వెలిగండ్ల, సిఎస్ పురం సిపిఎం మండల నాయకులు పీసీ.కేశవరావు, బడుగు వెంకటేశ్వర్లు, ఊసా వెంకటేశ్వర్లు, పిల్లి తిప్పారెడ్డి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి.రఘు రామ్, తదితరులు కాసింబీ భౌతికకాయానికి నివాళులర్పించారు.

కాసింబికి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

పిడుగుపాటుకు వ్యక్తి మృతి

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

వీర రామపురం గ్రామానికి చెందిన గోన దానయ్య(45) నందనవనం నుంచి సొంత గ్రామం వీరరాఘవపురంకు వెళ్లే క్రమంలో భారీ వర్షం పడింది. రోడ్డు పక్కనే ఉన్న రేకుల షెడ్డులోకి వెళ్లగా అకస్మాత్తుగా భారీ పిడుగు పడి గోనా దానయ్య అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు కూలి పనులు చేస్తూ జీవన సాగిస్తూ ఉంటాడు. దానయ్యకు గతంలోనే భార్య చనిపోగా ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. మండలంలో గురువారం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడినట్లు అధికారులు తెలియజేశారు.

మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ

సాగర్ కాలువలో గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-దొనకొండ

సాగర్ కాలువలో గల్లంతైన యువకుడి మృతదేహం కోసం ఎస్ఐ త్యాగరాజు నేతృత్వంలో కానిస్టేబుల్ నాయక్ డ్రోన్ టెక్నాలజీ సాయంతో గాలించి ఎట్టకేలకు గురువారం గుర్తించారు. ఎస్ఐ త్యాగరాజు తెలిపిన వివరాల మేరకు.. పోలేపల్లి ఎస్సీ కాలనీకి చెందిన బెజవాడ మనోజ్(18) బుధవారం చందవరం గ్రామ సమీపంలోని సాగర్ కాలువలో ఈత కొట్టేందుకు కాలువలో దిగి నీటి ప్రవాహానికి కొట్టుకుపోయాడు. గురువారం ఉదయం నుంచి గాలింపు చర్యలు చేపట్టగా వంతెన నుంచి ఉత్తరం వైపు 200 మీటర్ల దూరంలో మృతదేహం కనబడింది. మృతదేహాన్ని బయటకు తీయించి పరిశీలించి తండ్రి తిరుపాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. అల్లారుముద్దుగా పెంచుకున్న ఒక్కగానొక్క కుమారుడు మృతిచెందడంతో తల్లితండ్రులు తిరుపాల్, మరియమ్మ, బంధువుల రోదనలతో ఆ ప్రాంతం మునిగిపోయింది.

వివరాలను సేకరిస్తున్న విజిలెన్స్ సిఐ అపర్ణ

రుణాలపై విజిలెన్స్ విచారణ

ప్రజాశక్తి-మద్దిపాడు

మండల కేంద్రమైన మద్దిపాడులోని వెలుగు కార్యాలయంలో ఉన్నతి రుణాలపై విజిలెన్స్ ఎంక్వయిరీ జరిగింది. విజిలెన్స్ సిఐ అపర్ణ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు 2016 నుంచి 2019 వరకు 19 మంది లబ్ధిదారులకు ఇచ్చిన ఉన్నతి రుణాలపై ఎంక్వయిరీ చేపట్టినట్లు తెలిపారు. లబ్ధిదారులతో స్వయంగా మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారు చెప్పిన విషయాలన్నిటిని రికార్డు నోట్ చేసుకున్నారు. ప్రతి ఒక్క సభ్యురాలికి రుణాలు అందాయని ఆ సమయంలో పాడి గేదెలు కొనుగోలు చేశామని ఎంక్వయిరీ సీఐ అపర్ణకు తెలిపారు. ఆమె వెంట వెలుగు ఏపీఎం కాకుమాను సుబ్బారావు, సీసీలు, లబ్ధిదారులు తదితరులు హాజరయ్యారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి-సిఎస్‌పురం

తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిఎల్‌డిఓ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో గురువారం చెత్త సంపద కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా చెత్త సంపద కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ చెత్త సంపద కేంద్రాల వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గ్రామంలోని చెత్తాచెదారం మొత్తం కూడా ఈ కేంద్రాల వద్దకు తీసుకొచ్చి ఎరువు తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆయన వెంట ఇఓపిఆర్‌డి రమణయ్య ఉన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-సంతనూతలపాడు

ఈ నెల 12, 13 తేదీలలో కనిగిరిలో జరిగే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు కోరారు. మండలంలోని బి.మాచవరంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో 70 శాతం కూలీపై మంది ఆధారపడి జీవిస్తున్నారని వారు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పుచ్చలపల్లి సుందరయ్య ఏర్పాటు చేసిన సంఘం వ్యవసాయ కూలీల సమస్యలను పరిష్కరించుకునేందుకు అనేక ఉద్యమాలు చేపట్టిందని ఆయన అన్నారు. రాబోయే కాలంలో వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కోసం కనిగిరిలో జరిగే మహాసభలో చర్చించుకుని వాటి అమలకు పూనుకునేందుకు ఈ మహాసభలు జరుగుతున్నాయని, ప్రజలందరూ పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అన్నవరపు శేషారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కరపత్రాలు పంచుతున్న వ్యవసాయ కార్మిక సంఘం నేతలు

సేంద్రీయ పద్ధతిలో సాగు చేయాలి

ప్రజాశక్తి-కొండపి

రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడకం తగ్గించి సేంద్రియ పద్ధతిలో సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి మాల్యాద్రి అన్నారు. గురువారం పెట్లూరు గ్రామంలో ప్రకృతి వ్యవసాయం మీద అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయం చేయడం వలన భూమిలో సేంద్రీయ కర్బన శాతం పెరుగుతుందని, దీంతో భూమి ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఎంటి ఎస్తేరు రాణి మాట్లాడుతూ వివిధ రకాల కషాయాలు ఎలా తయారు చేసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కుమార్, వివిఏ కొండలరావు, ఎంపీఈవో మీరావలి, యూనిట్ ఇంచార్జులు మాధవరావు, మందాకిని, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏవో మాల్యాద్రి

సెలూన్‌లకు ఉచిత విద్యుత్ హర్షణీయం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

నాయీ బ్రాహ్మణ బార్బర్ షాపులకు 150 నుంచి 200 యూనిట్లకు పెంచి ఉచిత విద్యుత్ ఇవ్వాలని రాష్ట్ర మంత్రి మండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం హర్షణీయమని రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సేవా సంఘం జనరల్ సెక్రెటరీ కరేటి నరసింహారావు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఉచిత విద్యుత్తు నాయీ బ్రాహ్మణ సర్టిఫికెట్ ఉన్న వారికి మాత్రమే అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ వారిని ఆయన కోరారు. సెలూన్ షాపులకు సబ్సిడీలో విద్యుత్ మీటర్లు అందించినప్పుడే ఇది పూర్తిగా వినియోగించుకోనుటకు వీలవుతుందన్నారు. కార్పొరేట్ సెలూన్లు నాయీ బ్రాహ్మణ వృత్తిపట్ల చేస్తున్న ఆర్థిక దాడిపై అసెంబ్లీలో ఎమ్మెల్యేలు చర్చకు తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం దీనిపై కసరత్తు చేసి నాయి బ్రాహ్మణ వృత్తి నాయి బ్రాహ్మణులు మాత్రమే చేసుకునేలా ఉత్తర్వులు ఇవ్వాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

కరెంటు లేదని.. తాళాలు పగలగొట్టారు..!

ప్రజాశక్తి-మద్దిపాడు

మండల పరిధిలోని దొడ్డవరం గ్రామంలో పంచాయతీ స్టోర్ రూమ్ తాళాలు పగలగొట్టిన ఘటన ప్రస్తుతం మండలంలో చర్చనీయాంశమైంది. వివరాల్లోకి వెళితే... ఈనెల 5వ తేదీన పంచాయతీకి సంబంధించిన స్టోర్ రూమ్ తాళాలు పగలగొట్టి ఉన్నాయి. సదరు కార్యదర్శి మరుసటి రోజు దీనిని గమనించి అక్కడే ఉన్న అధికారి పార్టీకి చెందిన పలువురిని అడగగా మూడు రోజుల నుంచి పంచాయతీలో కరెంట్ లేదని అందుకే పగలగొట్టినట్లు చెప్పినట్లు సమాచారం. ఆ తాళాలు పగలగొట్టే సమయంలో సిబ్బంది ఫీల్డ్ సర్వేలో ఉన్నట్లు సమాచారం. దీనిపై కార్యదర్శి మొదట ఫిర్యాదు చేయగా ఆ వెను వెంటనే కేసు వెనక్కి తీసుకోవడం చర్చనీయాంశమైంది.

తాళం పగలకొట్టిన దృశ్యం

పాఠశాలకు కుర్చీలు బహూకరణ

ప్రజాశక్తి-టంగుటూరు : టంగుటూరు మండలంలోని కాకుటూరివారిపాలెం పాఠశాలకు అమిశగడ్డ హైమావతి జ్ఞాపకార్థం వారి కుమారుడు మహేష్, కుమార్తె వైష్ణవి విద్యార్థులకు మంచినీటి బాటిళ్ళు, పాఠశాలకు 4 కుర్చీలు గురువారం బహూకరించారు. పాఠశాలలోని విద్యార్థులందరికీ భోజన సదుపాయం కల్పించారు. హైమావతి కుమారుడు, కుమార్తె రూ.15,000ల విలువైన సామగ్రిని పాఠశాలకు అందజేసినట్లు ఎంఈవో బాలాజీ తెలిపారు.

చెక్కులు అందజేస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని పుట్టావారిపాలెంలోని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తన అతిథి గృహంలో నియోజకవర్గంలోని పలువురికి సిఎంఆర్ఎఫ్, ఎల్ఓసిలను ఆయన గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం వంటిదని అన్నారు. పేదల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన సంవత్సర కాలంలోనే రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమం అమలు చేశామని అన్నారు. 16మంది లబ్దిదారులకు రూ.34లక్షల విలువైన ఎల్ఒసి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చేవూరి వాసురెడ్డి, చింతా రామారావు, ఆలూరి శ్రీనివాసరావు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు సన్నెబోయిన గురు యాదవ్, మాజీ ఎంపీపీ సన్నెబోయిన ఏడుకొండలు, గుండపునేని సురేష్, అనిల్ కుమార్, వేముల లక్ష్మయ్య, గుంటి పెద్దబ్బాయి, గమిడి కోటేశ్వరరావు, అనంతవరపు దేవ పాల్గొన్నారు.

వధువు లిఖితను ఆశీర్వదిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

మంత్రి గొట్టిపాటి విస్తృత పర్యటన

ప్రజాశక్తి - పంగులూరు

మంత్రి గొట్టిపాటి రవికుమార్ పంగులూరు మండలంలో గురువారం విస్తృతంగా పర్యటించారు. ముప్పవరంలో తెలుగుదేశం నాయకులు చింతల నాగేశ్వరరావు కుమార్తె, నూతన వధువు కావ్యను, నార్నే భాస్కరరావు కుమారుని వివాహానికి హాజరై వరుడు పవన్ కుమార్‌ను ఆశీర్వదించారు. జాగర్లమూడి వారిపాలెంలోని కేతినేని శివపార్వతి, వేణుగోపాల్ స్వామి దంపతుల ఏకైక కుమార్తె లిఖిత వివాహంకు హాజరై నూతన వధువు లిఖితను ఆశీర్వదించారు. అదే గ్రామంలో గోనుగుంట్ల హనుమంతరావు భార్య సుశీల ఇటీవల చేతికి శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసు కోవడంతో ఆమెను పరామర్శించారు. యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమాల్లో టిడిపి నాయకులకు కుక్కపల్లి ఏడుకొండలు, మాజీ డైరీ చైర్మన్ బాలిన రామ సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ సూత్రాలపై అవగాహన

ప్రజాశక్తి - చిన్నగంజాం

స్థానిక వెలుగు కార్యాలయంలో ఎపిఎం సుబ్బారావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు కె శారద అధ్యక్షతన సమాఖ్య సమావేశం గురువారం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ విభాగ అడిషనల్ డిపిఎం మోహన్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో రసాయనాలు ఎక్కువ వాడకం వలన అనేక ఆరోగ్య సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నారని అన్నారు. సమావేశంలో ఓబిలు, సిసిలు, విఓఎలు, ప్రకృతి వ్యవసాయ డివిజన్ మాస్టర్ ట్రైనర్ భారతి, జయమ్మ, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు

ప్రజాశక్తి - బట్టిప్రోలు

పంచాయతీలో వర్షపు నీరు ఎక్కువ నిలువలు ఉండే చెరువులు, పతులు, వివిధ ప్రాంతాల్లో దోమల నివారణకై సర్పంచ్ దారా రవి కిరణ్మయి, చెన్నయ్య గంబుష్ చేపలు గురువారం విడుదల చేశారు. గంభుష్ చేపలతో దోమలను నివారించవచ్చు న్నారు. దోమ కాటు ద్వారా వచ్చే విష జ్వరాలు, డెంగ్యూ నిర్మూలన చేయవచ్చని అన్నారు. పారిశుధ్య సిబ్బందితో ఎక్కడైతే విష జ్వరాలు వచ్చే ఏరియాల్లో తక్షణమే శుభ్రం చేసి బ్లీజింగ్ జల్లించారు. కార్యక్రమంలో ఎఎన్ఎం తలకోల కుమారి, తేజుద్దీన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ విధానాలతో చేతివృత్తులు కనుమరుగు

ప్రజాశక్తి - బట్టిప్రోలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల చేతి వృత్తులు కనుమరుగు అవుతున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ స్థానిక రథం సెంటర్లో ఎపి చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేనేత కార్మికుల నిరసన దీక్ష చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సంఘం జిల్లా కార్యదర్శి మురుగుడు సత్యనారాయణ అధ్యక్షత వహించారు. సభలో గంగయ్య మాట్లాడుతూ చేనేత పరిశ్రమ కనుమరుగయ్యే పరిస్థితులు వచ్చాయని అన్నారు. ప్రస్తుతం ఈ పరిశ్రమలోని కార్మికుల సంక్షేమానికైనా కృషి చేయాలని కోరారు. కార్మికులు ఎంత మొత్తుకున్నా వినిపించుకునే స్థితిలో పాలకులు లేరని విమర్శించారు. ప్రభుత్వాల విధానాల వల్ల గ్రామాల్లో

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య

కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నాయని అన్నారు. అధికార పార్టీలు ప్రజా సంక్షేమాన్ని విస్మరించారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలోని చేతివృత్తులు ఈపాటికే అనేకం కనుమరుగు అయ్యాయని, వ్యవసాయ రంగం కూడా ప్రత్యామ్నాయం లేక ఊగిసలాడుతుందని అన్నారు. చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ మాట్లాడుతూ గతేడాది సిఎం ఇచ్చిన హామీలకు ఇప్పటికీ దిక్కు లేదని అన్నారు. చేనేత కార్మికుల స్థితిగతులపై మెమోరాండం ఇచ్చేందుకు లోకేష్‌ను కలవగా తాము సూపర్ సిక్స్ మినహాలు తప్ప మరేదీ చేయమని కరాకండిగా చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎఐటియుసి అనుబంధ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జి బాలాజీ మాట్లాడుతూ చేనేత పరిశ్రమ రక్షణ కోసం జరిగే పోరాటాల్లో కార్మికులు కలిసి రావాలని కోరారు. ఐఎఫ్టియు నాయకులు మాట్లాడుతూ జీఎస్టీ రద్దుచేసి చేనేత పరిశ్రమను ఆదుకోవాలని కోరారు. సభలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంకట రామయ్య, సిఐటియు మండల కార్యదర్శి జి సుధాకర్, ఎస్ఎఫ్ఐ నాయకులు పి మనోజ్, చేనేత కార్మిక సంఘ నాయకులు జి మురళీకృష్ణ, బి నాగమల్లేశ్వరరావు, ఎ శ్రీనివాసరావు, డి సత్యనారాయణ, ఎం శ్రీలక్ష్మి, బి రాజకుమారి పాల్గొన్నారు.

రైతులను ఆదుకునేందుకే బర్లీ కొనుగోలు

శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు

ప్రజాశక్తి - మద్దిపాడు

కష్టాల్లో ఉన్న అన్నదాతలను ఆదుకునేందుకు తమ ప్రభుత్వం బర్లీ పొగాకు కొనుగోలు ప్రక్రియకు శ్రీకారం చుట్టిందని, రైతుల సంక్షేమమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. మద్దిపాడు మండలం వెల్లంపల్లిలో రైతులతో కలిసి బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. రైతులు తీసుకువచ్చిన పొగాకు చెక్కుల తేమ శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగాన్ని ఆదుకోవాలనే సంకల్పంతో ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుల నుంచి నేరుగా మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వం బర్లీ పొగాకు కొనుగోలు చేస్తుందని అన్నారు. రైతులు ఎవరు అధైర్య పడవద్దని

పొగాకు పరిశీలిస్తున్న ఏలూరి సాంబశివరావు

సూచించారు. సంయమనం పాటించి పంట తీసుకురావాలని అన్నారు. పొగాకును గ్రేడింగ్ చేసి తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో పర్చూరు ఎఎంసి చైర్మన్ గుంజి వెంకటరావు, సీనియర్ బయ్యర్ సుబ్రహ్మణ్యం, టిడిపి ఇంకొల్లు అధ్యక్షుడు నాయుడు హనుమంతరావు, వల్లేరు మార్క్, ఇంకొల్లు పిఎసిఎస్ అధ్యక్షులు కర్రి శ్రీనివాసరావు, రైతులు గంటా బాబు, సీతారామయ్య పాల్గొన్నారు.

ఎడిఇకు వినతిపత్రం ఇస్తున్న ప్రజా సంఘాల నాయకులు

విద్యుత్ స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి

ప్రజాశక్తి - వేమూరు

కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన అదానీ విద్యుత్ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చుండూరు విద్యుత్ ఎడిఇకి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు బి అగస్టిన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు విద్యుత్ చార్జీలను పగలగొట్టమని చెప్పి నేడు స్మార్ట్ మీటర్ల పేరుతో పేదలను దోచుకునేందుకు సిద్ధపడుతుందని ఆరోపించారు. వైసీపీ పాలనలో తీసుకువచ్చిన స్మార్ట్ మీటర్లను అడ్డుకుని, పగలగొట్టాలని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాట్లాడిన టిడిపి అధికారానికి వచ్చిన తర్వాత అవే స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడంపై అగ్రహం వ్యక్తం చేశారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

ప్రజాశక్తి - వేమూరు

కౌలు రైతుల జివిల్జి గ్రూపులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు అందించాలని డిమాండ్ చేస్తూ చుండూరు మండలం వలివేరు చైతన్య గ్రామీణ బ్యాంకు ఎదుట కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోళ్ళ నాగరాజు మాట్లాడారు. కౌల రైతుల గుర్తింపు కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి బ్యాంకు ద్వారా పంట రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వలివేరు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు కౌలు రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. రుణాలు అడిగేవారి పట్ల చిన్న చూపు చూస్తూ అవమానపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బ్యాంక్ ఎదుట ధర్నా నిర్వహించిన అనంతరం బ్యాంకు అధికారులు స్పందించకపోవడంతో ఆర్ అండ్ బి రహదారిపై రాస్తారోకో చేశారు. రాస్తారోకో వద్దకు ఎస్ఐ తన సిబ్బందితో చేరుకుని బ్యాంకు అధికారులతో ఫోన్ ద్వారా ఆ ప్రాంతానికి పిలిపించారు. రిజర్వ్ బ్యాంకు నిబంధనల ప్రకారం స్వయం సహాయక గ్రూపులకు రుణాలు అందించే విధంగానే జెఎల్‌జి గ్రూపులకు కూడా రుణాలు

రాస్తారోకో చేస్తున్న కౌలు రైతులు

ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ అధికారి ధ్రువీకరణ పత్రం ద్వారా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం వడ్డీ లేని పంటహామీ రుణాన్ని ఇవ్వాలని, గ్రూపులో ఉన్న ప్రతి కౌలు రైతుకు వ్యక్తిగత హామీతో రుణాన్ని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బ్యాంకు ఉన్నతాధికారులు ఆ ప్రాంతానికి చేరుకొని కౌలు రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం అర్హత ఉన్న మేరకు రుణాలు ఇస్తామని హామీని ఇచ్చారు. అధికారుల హామీ మేరకు ధర్నా నిర్మించారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు తోడేటి సురేష్, కౌలు రైతులు పాల్గొన్నారు.

సుబ్రమణ్యంకు నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

కృష్ణంశెట్టికి ఘన నివాళి

ప్రజాశక్తి - పర్చూరు

సిపిఎం సానుభూతి పరులు కృష్ణంశెట్టి సుబ్రహ్మణ్యాం వర్ధంతి లక్ష్మీపురంలోని ఆయన స్వగృహంలో గురువారం నిర్వహించారు. సిపిఎం నాయకులు, బంధు, మిత్రులు ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ప్రతి ఏటా ఆయన వర్ధంతి సందర్భంగా ఆయన పెన్షన్ నుండి ఒక నెల పెన్షన్ రూ.10వేలను సిపిఎం నిధికి వార్షిక విరాళంగా ఆయన భార్య ప్రతాప్ కుమారి, కుమారుడు, కుమార్తె అందజేశారు. కార్యక్రమంలో ఆయన సోదరుడు రామకోటేశ్వరరావు, భార్య ప్రతాపకుమారి, సిపిఎం నాయకులు బండి శంకరయ్య, పి కొండయ్య, బి చినదాసు, డేవిడ్, వెంకటశివరావు ఉన్నారు.

పోలీసులకు రాఖీలు కట్టిన విద్యార్థినులు

ప్రజాశక్తి - బాపట్ల

రాఖీ పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని భాష్యం స్కూల్ విద్యార్థులు పట్టణ, రూరల్ పోలీసు అధికారులకు రాఖీలు కట్టారు. పోలీసులకు రాఖీలు కట్టడం కేవలం సంప్రదాయం మాత్రమే కాదని, పోలీసు శాఖపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమని సిఐ రాంబాబు, రూరల్

సిఐ రాంబాబుకు రాఖీ కడుతున్న విద్యార్థిని

ఎస్ఐ వెంకటేశ్వర్లు అన్నారు. విద్యార్థినిలకు ఏ సమస్య వచ్చినా పోలీసు అండగా ఉంటుందన్నారు. మహిళల రక్షణ కోసం పోలీస్ శాఖ శక్తి యాప్ రూపొందించింది అన్నారు. దాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా జిల్లా కలెక్టరేట్లో డిఆర్ఓ గంగాధర్ గౌడ్ కు, ఎస్పి తుషార్ డూడి కి విద్యార్థినులు రాఖీలు కట్టారు.

గ్రంథపాలకురాలు ధనమ్మకు సత్కారం

ప్రజాశక్తి - చీరాల

విధి నిర్వహణలో ఉద్యోగులకు బదిలీలు తప్పవని గ్రంథపాలకురాలు ధనమ్మ అన్నారు. ఆమె బదిలీపై వెళుతున్న సందర్భంగా స్థానిక గ్రంథాయాలయం ఆవరణలో సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుత గ్రంథపాలకులు అంగకుదిటి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జి యలమందారెడ్డి, ఏ నాగ వీరభద్రాచారి, బత్తుల బ్రహ్మారెడ్డి, వడలి రాధాకృష్ణ, చుండూరి కృష్ణమూర్తి, పవని భాను, హరి ప్రసాద్ పాల్గొన్నారు.

ఇసుక..పెద్ద మోసం..

- టన్నుకు రూ. 550 కాంట్రాక్టర్ జేబులోకి..
- కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం కొనసాగితే... 15 నుండి లారీల సమ్మె తప్పదు
- ది లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు 'బొందిలి' హెచ్చరిక

ప్రజాశక్తి-మార్కాపురం

ఇసుక యార్డులో ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అధిక ధరకు ఇసుక విక్రయిస్తున్నారని ది లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బొందిలి కాశిరాంసింగ్ ఆరోపించారు. ఈ మేరకు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఇసుక యార్డు కాంట్రాక్ట్ దక్కించుకున్న వ్యక్తి టన్ను ఇసుకపై రూ. 550 జేబులో వేసుకుంటున్నట్లు ఆయన ఆరోపించాడు. లారీ బాడుగ క్రింద ఒక్కో టన్నుకు రూ. 800 మాత్రమే ఇస్తున్నారని, ఆ ఛార్జీ గిట్టుబాటు కావడం లేదన్నారు. రూ. 950 చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇసుక కొనుగోలుదారుల నుంచి అధిక మొత్తంలో డబ్బు వసూలు చేస్తున్నారన్నారు. లారీలకు గిట్టుబాటు ధర ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. ప్రస్తుతం ఇసుక టన్నుకు రూ. 1350 వసూలు చేస్తున్నట్లు తెలిపారు. ఉచిత ఇసుక అని ప్రచారం చేసి... గతంలో కంటే అధిక ధరకు విక్రయించడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారన్నారు. ఇసుక యార్డును లారీ అసోసియేషన్‌కు అప్పగిస్తే వినియోగదారులకు రూ. 950 టన్ను ఇసుక సరఫరా చేస్తామన్నారు. ఇసుకలో పెద్ద మోసం జరుగుతోందని ఆరోపించారు. సిఎం చంద్రబాబుకు సైతం ఇసుక విషయంలో చెడ్డపేరు తీసుకొస్తున్నట్లు తెలిపారు. టన్ను ఇసుక రవాణాకు రూ. 950 ఇవ్వకపోతే ఈ నెల 15 నుంచి లారీల సమ్మె కొనసాగుతుందని ఆయన హెచ్చరించారు.

ప్లాస్టిక్ వినియోగం కాలుష్య కారకం

మార్కెటింగ్ ఏడీ వరలక్ష్మి

అవగాహన కల్పిస్తున్న ఏడీ వరలక్ష్మి

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ప్లాస్టిక్ వినియోగం కాలుష్య కారకం అని జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం వరలక్ష్మి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రైతు బజార్లలో ప్లాస్టిక్ నిషేధానికి సంబంధించిన అవగాహన కార్యక్రమంలో భాగంగా రెండో రోజు గురువారం నాడు లాయర్ పేట, దిబ్బల రోడ్డు రైతు బజార్లలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగం మానవాళి ఉనికి తీవ్రమైన ప్రమాదం అని హెచ్చరించారు. ఈ నెల 15 నుండి రైతు బజార్లలో ప్లాస్టిక్ బ్యాగులు పూర్తిగా నిషేధించాలని ఆదేశించారు. ఆగస్టు 15 తరువాత గుడ్డ సంచులు, జ్యూట్ బ్యాగులు మాత్రమే అనుమతిస్తామని స్పష్టం చేశారు. అన్ని రైతు బజార్లలో బేనర్లు, పోస్టర్లు ఏర్పాటు చేసి, పాంప్లెట్‌ల ద్వారా ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు సమాచారం అందించాలని ఆదేశించారు. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ప్లాస్టిక్ బ్యాగులు వాడిన వారికి పెనాల్టీలు విధిస్తూ కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్టేట్ అధికారులు శివరామకష్ణ, వెంకటరావు, అమరేంద్ర, రైతులు, వ్యాపారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, వినియోగదారులు పాల్గొన్నారు.

'ఆన్‌లైన్ వ్యాపారం.. ప్రమాణాల పాటింపు'పై ప్రశ్న

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలో ఆన్‌లైన్ వ్యాపారం ప్రమాణాల పాటింపుపై ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి పార్లమెంట్‌లో ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ రైల్వే శాఖ సహాయక మంత్రి బిఎల్ వర్మ సమాధానమిస్తూ 2024-25 లో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ మార్కెట్‌లో ఆన్ లైన్ వ్యాపారం, త్వరిత వాణిజ్య కంపెనీల ద్వారా అమ్మే వస్తువుల కార్యకలాపాలపై పర్యవేక్షణ చేస్తుందన్నారు. నాణ్యత నియంత్రణ ఆదేశాలననుసరించి 344 నమూనాలు సేకరించి, చెల్లుబాటుకాని 142 నమూనాలను గుర్తించామన్నారు. 2024-25 నుండి దేశంలో నిబంధనలు ఉల్లంఘించిన 22 ఆన్‌లైన్, వాణిజ్య కంపెనీలపై దర్యాప్తులు జరిగాయన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మాధ్యమాలు, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌లో ఆన్ లైన్ వ్యాపారానికి అవసరమైన ప్రమాణాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలియజేశారు.

నిద్రాహారాలు మాని..చిత్తశుద్ధితో పనిచేయాలి

- సీజనల్ వ్యాధుల నియంత్రణ బాధ్యత అధికారులదే..
- కలెక్టర్ వెంకటమురళి

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సీజనల్ వ్యాధులను నియంత్రించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. నిద్రాహారాలు మాని చిత్తశుద్ధితో పనిచేయాలని అధికారులకు సూచించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణపై 11 శాఖల అధికారులతో గురువారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అంటువ్యాధులు ప్రబలే అవకాశమున్న పరిస్థితులలో అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ముఖ్యంగా నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి, వేటపాలెం మండలాలలో అధికారులంతా అప్రమత్తం కావాలన్నారు. డెంగీ, విష జ్వరాల వంటివి ప్రబలకుండా, అన్ని పరిస్థితులు అధీనంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆదేశాలను విస్మరిస్తే ఉపేక్షించేది లేదన్నారు.

డెంగీ కేసులు నమోదైన చోట అధికారులు ప్రత్యేక దష్టి పెట్టాలని కలెక్టర్ చెప్పారు. చెరుకుపల్లి, నగరం, వేటపాలెం నగరం మండలాలలో 8 డెంగీ కేసులు నమోదయ్యాయన్నారు. డెంగీ కేసులు పెరగకుండా అధికారులు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాపిడ్ టెస్ట్‌లు చేయాలని ఆదేశించారు. డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతం నుంచి పది కిలోమీటర్ల చుట్టూ పరిధిలో దోమల లార్వా నిర్మూలనకు స్ప్రేయింగ్ చేయాలన్నారు. మురుగునీరు, వర్షపు నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నిల్వ ఉన్న నీటిలో దోమల నియంత్రణకు ఆయిల్ బాల్స్ వేయాలని, లార్వా నిర్మూలనకు గంబూషియా చేపల యూనిట్లు 100 విడుదల చేయాలని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో ఫాగింగ్ చేపట్టాలన్నారు. విధుల పట్ల నిర్లిప్తంగా వ్యవహరిస్తే గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులనైనా ఉపేక్షించేది లేదన్నారు. ప్లాస్టిక్ డబ్బాలు, టైర్లు, కొబ్బరి బొండాలను చెత్త సంపద కేంద్రాలకు కాకుండా డంప్ చేస్తే చర్యలు ఉంటాయన్నారు. పారిశుధ్య కార్యక్రమాలలో నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. తాగునీరు కలుషితం కాకుండా చూడాలని, నీటిని శుద్ధి చేసి సరఫరా చేయాలన్నారు. గ్రామాలలో ఎక్కడపడితే అక్కడ చెత్త లేకుండా పారిశుధ్య కార్యక్రమాలు పక్కాగా నిర్వహించాలన్నారు. సమష్టి కషితోనే అంటూ వ్యాధులు పూర్తిస్థాయిలో నిర్మూలించగలరని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్‌ఓ జి.గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు, ఎంపీడీవోలు, వైద్య ఆరోగ్యశాఖ వారు పాల్గొన్నారు.

చుట్టుముడుతున్న సీజనల్ వ్యాధులు

- గ్రామాలలో ప్రబలుతున్న జ్వరాలు
- పలు మండలాల్లో ఫీవర్ సర్వే
- డెంగీ టెస్టుల కోసం ఎలీసా మిషన్లు అవసరం

మురుగునీటిపై మందులు పిచికారీ చేస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో సీజనల్ వ్యాధులు గ్రామాలను చుట్టుముట్టాయి.డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయి.వైద్య ఆరోగ్య సిబ్బంది, అధికారులు బాపట్ల,నగరం, వేటపాలెం, నిజాంపట్నం, చెరుకుపల్లి మండలాల్లోని గ్రామాల్లో ఫీవర్ సర్వే చేపట్టారు.ఇలాంటి వ్యవహారాలను పర్యవేక్షించాల్సిన జిల్లా మలేరియా అధికారి నియామకం జరగలేదు. ఇన్‌ఛార్జులతో నెట్టుకొస్తున్నారు.డెంగ్యూ కేసుల నిర్ధారణ కోసం జరిపే ఎలిసా టెస్టులు జిల్లా కేంద్రమైన బాపట్ల ఏరియా వైద్యశాలలో మాత్రమే ఉన్నాయి.చీరాల ఏరియా వైద్యశాలలో ఎలిసా టెస్టింగ్ మిషన్ ఉంది కాని కెమికల్స్ లేవు. సీజనల్ వ్యాధులు పెరిగి డెంగ్యూ కేసులు నమోదవుతున్న నేపథ్యంలో కనీసం నియోజకవర్గ కేంద్రాల్లో ఉన్న వైద్యశాలల్లో అయినా ఎలీసా టెస్టులు తక్షణమే అందుబాటులోకి తేవాల్సి ఉంది. నగరం మండలం ఈదుపల్లి గ్రామంలో, నిజాంపట్నం మండలం ముత్తుపల్లి గ్రామ హరిజనవాడలో డెంగ్యూ కేసులు బయటపడిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తనిఖీలు చేపట్టారు. డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతాల చుట్టూ 10 కిలోమీటర్ల పరిధిలో లార్వా నిర్మూలన చర్యలు చేపట్టాలని, ప్రతి గ్రామంలో ప్రతి రోజూ డోర్ టు డోర్ ఫీవర్ సర్వే నిర్వహించాలని ఆదేశించారు.నగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈదుమూడి లో విధుల్లో నిర్లక్ష్యం వహించిన కారణాలపై అక్కడి పంచాయితీ కార్యదర్శి,ఎఎన్ఎం,ఆశా వర్కర్‌ని, ముత్తుపల్లి గ్రామం వద్ద ప్రధాన రహదారి పక్కన చెత్త నిల్వపై సంబంధిత పంచాయతీ సెక్రటరీ సస్పెండ్ చేస్తున్నట్లు చెప్పారు.

జిల్లాలో సీజనల్ జ్వరాల నేపథ్యంలో అన్ని గ్రామాలు, పట్టణ వార్డుల్లో ని డ్రైనేజీలలో ఆయిల్ బాల్స్ వేసి దోమల ఉత్పత్తిని అడ్డుకోవాల్సి ఉంది. అన్ని వాటర్ ట్యాంకర్లను శుభ్రపరచి క్లోరినేషన్ చేయాలి. లీకేజీలున్న వాటర్ పైప్‌లైన్లు గుర్తించి కొత్త పైపులు ఏర్పాటు చేయాలి. చెత్త డంపింగ్ యార్డ్ లలో మురుగునీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రతి గ్రామంలో ఫాగింగ్ తప్పనిసరిగా నిర్వహించాలి. దోమల లార్వా నిర్మూలనకు వాటర్ ట్యాంకుల్లో గంబుషియా చేపలతో లార్వా నిర్మూలన పనులు చేపట్టాలి.

కొద్ది రోజుల్లోనే బర్లీ రైతులకు నగదు

- 8 వేల మంది రైతుల నుంచి 10 మిలియన్ల పొగాకు కొనుగోలు చేశాం
- 18 వేల మంది రైతులకు షెడ్యూల్ ఇచ్చాం
- చివరాకు వరకు కొనుగోలు చేస్తాం.. ఎమ్మెల్యే ఏలూరి

పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి-కర్లపాలెం

మార్క్‌ఫెడ్ ద్వారా బర్లీ పొగాకు కొనుగోలు చేసిన రైతుల ఖాతాల్లో కొద్దిరోజుల్లో నగదు జమ చేస్తామని, చివరి ఆకు వరకు కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. గురువారం కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం వద్ద ఉన్న ఎఫ్‌సిఐ గోడౌన్లలో నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబుతో కలసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కషి చేస్తుందన్నారు. బర్లీ రైతులకు సమస్య వచ్చిన వెంటనే ప్రభుత్వం స్పందించి శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టిందన్నారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాలో ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ఇప్పటివరకు 8,000 మంది రైతుల నుంచి పది మిలియన్ల (కోటి కేజీల)పొగాకు కొనుగోలు చేసినట్లు ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు. బాపట్ల జిల్లాలో 30 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రకాశం జిల్లాలో 423 మంది రైతుల నుంచి 89 మిలియన్ల పొగాకు, బాపట్ల జిల్లాలో 4293 మంది రైతుల నుంచి 6.7 మిలియన్ల, పల్నాడు జిల్లాలో 1032 మంది నుంచి 1.1 మిలియన్ల పొగాకు కొనుగోలు చేశామని ఎమ్మెల్యే వెల్లడించారు. ఇంకా 30 మిలియన్లు ఉండే అవకాశం ఉందని చివరి ఆకు వరకు కొనుగోలు చేస్తామని ఈ ప్రక్రియ నిరంతరం సాగుతుందన్నారు.

మృతులకు రూ.కోటి నష్టపరిహారం ఇవ్వాలి

ప్రజాశక్తి - బల్లికురవ

స్థానిక ఎస్‌కె క్వారీలో పనిచేస్తూ ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల ఒక్కొక్క కుటుంబానికి రూ.కోటి నష్టపరిహారం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. ప్రమాదానికి కారకులైన క్వారీ యజమాన్యాన్ని శిక్షించాలని డిమాండ్ చేశారు. సమావేశానికి సిఐటియు జిల్లా నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందర్. ఎంవి ఫౌండేషన్ మండల కో ఆర్డినేటర్ హరిహరరెడ్డి మాట్లాడారు. గ్రానైట్ క్వారీల్లో పనిచేస్తున్న కార్మికులకు సరైన భద్రత లేకుండా పోయిందని అన్నారు. భద్రతా చర్యలు చేపట్టాల్సిన యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల ఆరుగురు ఒరిస్సా కార్మికులు మృత్యువాత పడ్డారని అన్నారు. యజమాన్యం ఆదాయ వనరులుగా క్వారీలను

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి మజుందార్

చూస్తున్నారేతప్ప కార్మికుల భద్రత కనీస సౌకర్యాలు కల్పించడంలేదని అన్నారు. కార్మిక శాఖ వద్ద కనీసం కార్మికుల వివరాలు లేకపోవడం దారుణమని అన్నారు. ఈ ఘటనపై స్వయంగా కార్మిక శాఖ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారని తెలిపారు. చనిపోయిన కార్మికుల శవాలను రాళ్ల తోలే టిప్పర్లో అగౌరవంగా తరలించడం బాధాకరమని అన్నారు. అనాధ శవాలుగా హాస్పటల్‌కు తరలించడం మానవత్వం లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదానికి కారణమైన ఎస్‌కె క్వారీ యాజమాన్యాన్ని శిక్షించాలని డిమాండ్ చేశారు. క్వారీలో పెద్ద ఎత్తున మరణాలు సంభవించాయనే ఆరోపణలు ఉన్న నేపథ్యంలో అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవం ప్రజలకు చెప్పాలని కోరారు. కార్మికుల బద్రతపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. క్వారీల్లో పనిచేసే ఇతర రాష్ట్రాల కార్మికుల వివరాలను సంబంధిత సచివాలయం లేదా తహశీల్దారు కార్యాలయంలో నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు కె పేతురు, ఎంఆ ఫౌండేషన్ కన్వీనర్లు పల్లెపోగు ఆంజనేయులు, బిరుదు వీరయ్య, మంద వీరనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి బి వీరయ్య, కత్తి రాజయ్య పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

వైద్య సేవలు, పారిశుధ్యంపై సమీక్ష

ప్రజాశక్తి - నగరం

మండలంలో విస్తరిస్తున్న జ్వరాల నేపథ్యంలో కలెక్టర్ జె వెంకట మురళి నగరం ప్రభుత్వ ఆసుపత్రిని గురువారం పరిశీలించారు. వైద్య సేవలపై సమీక్షించారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయాలని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో తగిన వైద్య సేవలు కల్పించాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ పూర్తి నివేదిక అందించాలని అన్నారు. మండలంలోని చినమట్లపూడిలో ఫీవర్ సర్వే నిర్వహిస్తూ ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం నగరం శివారులోని డంపింగ్ యార్డును పరిశీలించారు. పారిశుధ్య పరిరక్షణకు డంపింగ్ యార్డును శాస్త్రీయంగా, పరిసర నివాసితులకు ఇబ్బంది లేకుండా చేయాలని ఆదేశించారు. జ్వరాల నియంత్రణకు సంబంధిత శాఖలు సమన్వయంతో తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. డిఎం అండ్ హెచ్ఓ విజయమ్మ, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యాధికారిణి డాక్టర్ ఎం రత్నకుమారి, డాక్టర్ శ్యాం ప్రదీప్, ఎంపిడిఒ బి శ్రీనివాసరావు, తహశీల్దారు జి నాంచారయ్య పాల్గొన్నారు.

ఉపాధి హామీ ఎఫ్ఎల సమావేశం దృశ్యం

మస్టర్ ఈకెవైసీ చేస్తేనే ఉపాధి హాజరు

ప్రజాశక్తి - పంగులూరు

మాస్టర్ ఈకెవైసీ చేయించుకుంటేనే ఉపాధి పని హాజరు పడుతుందని ఎపిఒ సంతోషం తెలిపారు. ఈకేవైసీ చేయించుకోకపోతే మొబైల్ హాజరులో క్యాప్చర్ కాదని తెలిపారు. అందువలన హాజరుపడే అవకాశం లేదని తెలిపారు. ఆగస్టు 7 నుండి ఈ మార్పు వస్తుందని తెలిపారు. పనులు గుర్తించే విషయంలో ఫీల్డ్ అసిస్టెంట్లు జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. సక్రమంగా పనిచేయకుంటే ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్లు చేసే ప్రతి పనిని తప్పనిసరిగా క్యాప్చర్ చేసి యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కె సుమంత్, సెక్రెటరీ రాంబాబు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి -రేపల్లె

సరైన పోషకాలు శరీరానికి అవసరమైన శక్తి అందిస్తాయనీ, అది చురుకుగా ఉండటానికి సహాయపడుతుందనీ డాక్టర్ శ్రావణ్య అన్నారు. మండలంలోని మోళ్ళగుంట పిహెచ్‌సిలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ క్రాఫ్ ట్రస్ట్, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పౌష్టికాహారం, మెట్రనల్ చైల్డ్, రిప్రొడక్టివ్ హెల్త్, అడాలసెంట్ గర్ల్స్ అంశాలపై డీడీఓ డాక్టర్ శ్రావణ్య అధ్యక్షతన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ శ్రీనివాసరావు, కో ఆర్డినేటర్ యూస్నీ, ప్రేమ కుమారి, రంగారావు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తే చర్యలు

ప్రజాశక్తి - బాపట్ల

పట్టణంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు నిషేధించినప్పటికీ చాటుమాటుగా విక్రయిస్తున్న దుకాణాలపై మున్సిపల్ అధికారులు గురువారం దాడులు చేశారు. సూర్యలంక రోడ్డు, స్టేట్ బ్యాంకు ఎదురు గాయత్రి ప్రూట్స్ దుకాణానికి సంబంధించిన గోడౌన్‌లో తనిఖీలు నిర్వహించి 290 కిలోల సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకున్నారు. కమిషనర్ జి రఘునాథరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు సయ్యద్ నజీర్, సిహెచ్ కరుణ పాల్గొన్నారు.

జీవనది గుండ్లకమ్మను కాపాడుకోవాలి

ప్రజాశక్తి - అద్దంకి

గుండ్లకమ్మ జీవనది పరిరక్షణపై రోటరీ క్లబ్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పర్యావరణ ప్రేమికులు మస్తం త్రిమూర్తులు సౌజన్యంతో గుండ్లకమ్మ పరిరక్షణపై వ్యాస రచన పోటీలు నిర్వహించి, విజేతలకు పాలిటెక్నిక్ కాలేజి ఆవరణలో ఎంవిఐ నెల్లూరి ప్రసన్నకుమారి చేతుల మీదుగా బహుమతులు అందించారు. గుండ్లకమ్మ నేడున్న స్థితి లామినేషన్ ఫోటో కూడా విజేతలైన విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుని తప్పిదాలతో రోజురోజుకీ పర్యావరణం ప్రమాదంలో పడుతున్నదని అన్నారు. అతివృష్టి, అనావృష్టి నిరోధించాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటడంతో పాటు జీవనదులను పరిరక్షించుకోవాలని అన్నారు. విద్వాన్ జ్యోతి చంద్రమౌళి మాట్లాడుతూ నల్లమల్లో పుట్టిన జీవనది గుండ్లకమ్మ ప్రకాశం, పల్నాడు, బాపట్ల జిల్లాల నుండి పది మండలాల పరిధిలో 225 కిలోమీటర్లు ప్రవహించి బంగాళా ఖాతంలో కలుస్తున్నదని అన్నారు. నాటి గుండ్లకమ్మకు నేటి గుండ్లకమ్మకు పొంతనే లేదన్నారు. గుండ్లకమ్మ పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని అన్నారు. కాలేజి ఆవరణలో మామిడి, నేరేడు, జామ, ఉసిరి, గానుగ, బాదం మొక్కలను నాటించారు. కార్యక్రమంలో పర్యావరణ ప్రేమికులు, రోటరీ ప్రెసిడెంట్ బాచిన పూర్ణచంద్రరావు, సెక్రటరీ అలహరి హరిబాబు, డాక్టర్ యు దేవపాలన, పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ లాజరస్ బాబు, హెచ్‌ఓడి జి రాజకుమార్, విజయవర్ధన్, కావూరి రవిచంద్, కాకర్ల వెంకటేశ్వర్లు, అంజద్ భాషా, పవన్ పాల్గొన్నారు.

తల్లిపాలతో పిల్లలకు రోగనిరోధక శక్తి

ప్రజాశక్తి - కారంచేడు

తల్లిపాలే పిల్లలకు ఆరోగ్యం, రోగ నిరోధక శక్తిని ఇస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ హిమబిందు అన్నారు. స్థానిక అంగన్‌వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల ముగింపు సందర్భంగా ఆమె మాట్లాడారు. పుట్టిన అరగంటలోపు ముర్రుపాల ప్రాముఖ్యత, కేవలం ఆరు నెలలు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని చెప్పారు. గర్భవతులు బాలింతలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం అనూష, అంగన్‌వాడీ కార్యకర్తలు అనిత, మస్తాన్ బి పాల్గొన్నారు.

భట్టిప్రోలు : ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా అమృతలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఐలవరం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమంలో సూపర్వైజర్ సంపూర్ణ అధ్యక్షతన గర్భిణీ మహిళలకు శ్రీమంతాలు చేశారు. తల్లిపాల ప్రాముఖ్యత వివరించారు. తల్లిపాల ద్వారా బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని చెప్పారు. బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు అందించాలని అన్నారు. పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి వి సురేష్ కుమార్, ఎఎన్‌ఎం జ్యోతి పాల్గొన్నారు.

చిన్నగంజాం : తల్లిపాలు అమృతతుల్యమని ఐసిడిఎస్ సంతరావూరు సూపర్వైజర్ ఉషా కుమార్ అన్నారు. మండలంలోని గొనసపూడిలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - పర్చూరు

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ కలెక్టర్ ఎస్ లవన్న తెలిపారు. మండలంలోని పర్చూరు, నాగులపాలెం, నూతలపాడు, చింతగుంటపాలెం, కొల్లావారిపాలెం పంచాయతీల్లో పారిశుధ్యంను పరిశీలించారు. ముఱుగునీటి కుంటలో దోమల లార్వా నిర్మూలనకు శానిటేషన్ సిబ్బంది చేత బ్లీచింగ్, ఆయిల్ బాల్స్, స్ప్రే చేయించారు. జడ్పీ స్కూల్ డ్రైనేజీ బాగు చేయాలని ఆదేశించారు. స్థానిక ఓవర్ హెడ్ ట్యాంకు ఫిల్టర్ బెడ్స్ పరిశీలించారు. వాడుక నీటిని ఫిల్టర్ చేసి, క్లోరినేషన్ చేసి పంపించాలని సూచించారు. నెహ్రూ కాలనీ ఎంపీపీ పాఠశాల పరిశీలించారు. నూతలపాడులో పారిశుధ్యం పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. ఆయన వెంట ఎంపిడిఒ వి ప్రద్యుమ్న కుమార్, డిప్యూటీ ఎంపిడిఒ కె సత్యనారాయణ, గ్రామ కార్యదర్శులు ఎ మస్తానరావు, పి రాకేష్, కె రామబ్రహ్మం పాల్గొన్నారు. మండలంలోని ఉప్పుటూరు ఎంపీపీఎస్ ఉర్దూ స్కూల్ నందు హెూమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ విద్యార్థినీ, విద్యార్థులకు సీజనల్ వ్యాధులు, విష జ్వరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిహెచ్ఓ శృతి, ఆశా రత్నకుమారి పాల్గొన్నారు.

భట్టిప్రోలు : మారిన వాతావరణ పరిస్థితుల కారణంగా విష జ్వరాలు విజృంభిస్తున్న దృష్ట్యా గ్రామాల్లో త్రాగునీటి ట్యాంకులు క్లోరినేషన్ చేసి పరిశుభ్రంగా ఉంచాలని ఏఈ శివ కృష్ణ సూచించారు. మండలంలోని ఐలవరం, భట్టిప్రోలు గ్రామాల్లో త్రాగునీటి ట్యాంకులను పరిశీలించారు.

రేపల్లె : తావరణంలో వస్తున్న మార్పుల కారణంగా సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉందని, ప్రతి ఒక్కరూ ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి డివి రమేష్ బాబు అన్నారు. కార్యక్రమంలో ఈఓపిఆర్డి వివిడివి ప్రసాద్ బాబు పాల్గొన్నారు.

కారంచేడు : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి సిహెచ్ సాంసంన్ సూచించారు. గ్రామంలోని పలు ప్రాంతాలు ఆయన సందర్శించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ నేతాజీ, సచివాలయ సిబ్బంది, సెక్రటరీలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కారంచేడు బాధిత కమిటీ నాయకులు

దగ్గుబాటి వ్యాఖ్యలకు ఖండన

ప్రజాశక్తి - చీరాల

మాజీ ఎంపీ డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఇటీవల విడుదల చేసిన ఓ వీడియోలో కారంచేడులో దళితుల మారణ కాండ ఘటనకు తన తండ్రి ప్రేమేయం ఏమీ లేదని చేసిన వ్యాఖ్యలు కారంచేడు మృత వీరుల రుధిరక్షేత్రం సాక్షిగా ఖండిస్తున్నట్లు కారంచేడు బాధితుల పోరాట కమిటీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ దుడ్డు భాస్కరరావు అన్నారు. ఆయనకు వయసు మీదపడిన తర్వాత తండ్రిపై ఉన్న దళిత ద్రోహి ముద్ర తొలగించాలనే ప్రయత్నంగా వెంకటేశ్వరరావు వ్యాఖ్యలను భావిస్తున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై ఇలాంటివి పునరావృతమైతే దళిత, ప్రజా సంఘాల సహకారంతో ఉద్యమించేందుకు కారంచేడు బాధిత గ్రామ వాసులు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. సమావేశంలో ఉద్యమ నాయకులు, గ్రామ పెద్దలు సిర్రా భగత్ సింగ్, తేళ్ల సుబ్బారావు, గొర్రెపాటి రవికుమార్, బుడంగుంట్ల లక్ష్మీనరసయ్య, దుడ్డు ఏసుపాదం, తేళ్ల ప్రసాద్, తేళ్ల ఏసు, దుడ్డు వందనం, తేళ్ల బోయేజ్, గొర్రెపాటి వందనం, తేళ్ల రాంబాబు, దేగల నాగరాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

ప్రజాశక్తి - పర్చూరు

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా స్థానిక వైఆర్ హైస్కూల్లో ఆరు నుంచి 10వ తరగతి విద్యార్థులకు మండల స్థాయిలో వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించినట్లు ఎంఈఓ వెంకటరామయ్య తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ ఎ శివ కోటేశ్వరరావు, హెచ్‌ఎం రాజశేఖర్ పాల్గొన్నారు.

కారంచేడు : స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఉన్నత పాఠశాల్లో వ్యాసరచన చిత్రలేఖన పోటీలు తహశీల్దారు జి నాగరాజు, ఎంఈఓ మొలబంటి వెంకటేశ్వర్లు, హెచ్‌ఎం సామ్రాజ్యం పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పావులూరు శ్రీనివాసరావు, భవనం శ్రీనివాసరెడ్డి, షేక్ మీరావలి పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని పూనూరు జెడ్‌పి ఉన్నత పాఠశా విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఈగల్ టీం విధి విధానాలు, గంజాయి వలన కలిగే అనర్థాలు, గంజాయి కేసులకు శిక్షలు ఎస్ఐ రత్నకుమారి వివరించారు. పాఠశాల హెచ్‌ఎం ఎం శ్రీనివాస్ అధ్యక్షత వహించిన సభలో మాట్లాడారు. అందరి చేత డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదం చెప్పించారు.

మార్టూరు రూరల్ : విద్యార్థులు, యువతి, యువకులు డ్రగ్స్ వలయంలో చిక్కుకోకుండా భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని సిఐ మాదినేని శేషగిరిరావు సూచించారు. స్థానిక రాయల్ జూనియర్ కాలేజీ ఆవరణలో జిల్లా ఈగల్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సదస్సు నిర్వహించారు. కాలేజీ డైరెక్టర్ వీరగంధం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'కోటేలు డొంక' క్రాస్ దగ్గర ఫ్లైఓవర్ నిర్మించండి

ప్రజాశక్తి - పంగులూరు

బెంగళూరు - విజయవాడ జాతీయ రహదారి నిర్మాణం లో 'కోటేలు డొంక' క్రాస్ వద్ద ఫ్లై ఓవర్ నిర్మించాలని, రైతులకు పొలాల్లోకి వెళ్లేందుకు ఇబ్బంది లేకుండా చూడా లని మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను కోరుతూ రైతులు వినతిపత్రం అందజేశారు. మండలంలోని జాగర్లమూడి వారిపాలెం వచ్చిన మంత్రిని గ్రామ రైతులు కలిశారు. బెంగళూరు, విజయ వాడ జాతీయ రహదారి నిర్మాణం జరుగుతుందని, ముప్పవ రంలోని సాయిబాబా గుడి ప్రక్కన, ఎన్‌హెచ్ 16 నుండి ముప్పవరం పొలంలోకి వెళ్లే దారిని 'కోటేలు డొంక' అని పిలుస్తారని, ఆ డొంక మార్గం ద్వారా ముప్పవరం, జాగర్ల మూడి వారిపాలెం గ్రామాలకు చెందిన రైతులు వ్యవసాయ పనులకు అరకలు, బండ్లు, ట్రాక్టర్లు, మోటార్ సైకిల్లు, గేదె లు, కాలినడకన రాకపోకలు జరుపుతారన్నారు. మంత్రిని కలిసిన వారిలో దూళిపాళ్ల వీరనారాయణ, జాగర్ల మూడి కోటేశ్వరరావు, జాగర్లమూడి రవీంద్రబాబు, నాదెండ్ల హరిబాబు, కూనంనేని వీరాంజనే యులు, జె వెంకటేశ్వర్లు, జె తిరుపతయ్య, జె భూలక్ష్మి, గోనుగుంట్ల హనుమంతరావు ఉన్నారు. ముప్పవరంలోని కాలనీలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని తెలుగుదేశం నాయకులు గరిమిడి జగన్మోహన రావు మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను కోరారు.

వేమూరును తెనాలి జిల్లాలో కలపాలి

ప్రజాశక్తి - వేమూరు

వేమూరు నియోజకవర్గాన్ని తెనాలి జిల్లాలో కలపాలని జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా మహిళా కార్యదర్శి సోమరౌతూ అనురాధ కోరారు. ప్రస్తుతం బాపట్ల జిల్లాలో ఉండటం వలన జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు దూర ప్రయాణం కావడమే కాక రవాణా సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. జిల్లాల పేర్ల మార్పులు, చేర్పులు చేస్తే వేమూరు నియోజకవర్గంపై దృష్టి సారించి తెనాలిలో కలిపే విధంగా చూడాలని కోరారు.

పిడిసిసి బ్యాంక్ చైర్మన్ పరిశీలన

ప్రజాశక్తి- మార్టూరు

స్థానిక పిడిసిసి బ్యాంకు పాత భవనాన్ని చైర్మన్ కామేపల్లి సీతారామయ్య గురువారం పరిశీలించారు. అనంతరం ప్రస్తుతం బ్యాంకు నడుస్తున్న భవానికి వచ్చి బ్యాంకు సిబ్బందితో మాట్లాడారు. రైతులకు మేలైన సేవలు అందించాలని చెప్పారు. బ్యాంకు పథకాలు రైతులకు వివరించి ఎక్కువ డిపాజిట్లు సేకరించాలని చెప్పారు. బ్రాంచ్ మేనేజర్ అన్నపూర్ణను ఖాతాలు, డిపాజిట్ల వివరాలు తెలుసుకున్నారు. ఆయన వెంట సీఇఓ ప్రకాష్, ఏజిఎం లావణ్య కుమార్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ ఆనంద్, సూపర్వైజర్లు శ్రీనివాసరావు, శివయ్య, మస్తాని పాల్గొన్నారు.

చేనేత దినోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి - రేపల్లె

మండల కేంద్రంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఇసుకపల్లి చేనేత సహకార సంఘం నుండి ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ మేనేజర్ శోభన్ బాబు మాట్లాడుతూ విదేశీ వస్తువుల బహిష్కరణ చేసి స్వదేశీ వస్తువులు వాడాలని నినాదం చేశారని గుర్తు చేశారు. సిఎం చంద్రబాబు 200 యూనిట్ల వరకు చేనేత కార్మికులకు ఉచిత ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పిఎసి సిహెచ్ ప్రశాంత్, మాజీ చైర్మన్ కెవి నాంచారయ్య, మాజీ డైరెక్టర్లు, 17వ వార్డ్ కౌన్సిలర్ ఆకురాతి మంగమ్మ, పాలకేంద్రం సెక్రటరీ అడిగోపుల వీరశంకర్ పాల్గొన్నారు.

క్లస్టర్ హెల్త్ సెంటర్లో మెరుగైన సేవలు

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక క్లస్టర్ హెల్త్ సెంటర్లో రోగులకు మెరుగైన ఆరోగ్య సేవలు అందజేస్తున్నట్లు జిల్లా ఇన్చార్జి డిసిహెచ్‌ఎస్ పద్మావతి తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఎక్స్ రే యూనిట్ ఆమె గురువారం ప్రారంభించారు. ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వం రూ.9లక్షలతో ఎక్స్ రే యూనిట్లను ప్రారంభించినట్లు చెప్పారు. ఆధునిక ల్యాబ్ సౌకర్యం కల్పించారని చెప్పారు. సౌకర్యాల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. భాగంగా ఎక్స్ రే యూనిట్ అందుబాటు లోకి వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో సూపరింటెం డెంట్ డాక్టర్ సౌమ్య, జనరల్ డాక్టర్ మహేశ్వరరెడ్డి, జనరల్ సర్జన్ ఆలీ, డెంటల్ డాక్టర్ చంద్రకళ పాల్గొన్నారు.

అధిక ధరకు యూరియా విక్రయాలు

ప్రజాశక్తి - బట్టిప్రోలు

మండలంలోని ఎరువుల దుకాణాల్లో యూరియా కొరత లేనప్పటికీ ధరలు మాత్రం రైతులను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ప్రభుత్వం ఎమ్మార్పీ ధరకు యూరియా బస్తా రూ.266కి విక్రయించాల్సి ఉంది. పిఎసిఎస్ సంఘాల ద్వారా మాత్రమే అమలు జరుగుతుందని, బయట వ్యాపారులు మాత్రం బస్తా యూరియా రు.350చొప్పున విక్రయిస్తున్నారు. దీంతో రైతుకు బస్తాకు రూ.84 అదనంగా చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడికక్కడ యూరియా కొరత ఉందని రైతులు ఆందోళన చెందుతుండగా వ్యవసాయ అధికారులు మాత్రం టన్నుల కొద్దీ దుకాణాల్లో యూరియా నిల్వలు ఉన్నాయని, ఎలాంటి కొరతలేదని ప్రకటించటం కొసమెరుపు. ఎరువుల దుకాణాల్లో యూరియాను ఎమ్మార్పీ దరకే విక్రయించాల్సి ఉంది. దీనిలో మురాచార్జి బస్తాకు రూ.5 కలిపితే రూ.270 రైతుకు అందించాలి. ప్రస్తుత వ్యవసాయ రంగంలో అధిక శాతం కౌలు రైతులు సాగు చేస్తుండగా ఈ భారం కౌలు రైతులపైనే పడుతుందని వాపోతున్నారు.

అవసరానికి మించి కొనుగోళ్లు కూడా కారణం

రైతులు యూరియా కొరత ఉందన్న ప్రచారంతో ముందుగానే అధిక మొత్తంలో కొనుగోలు చేసి నిల్వలు చేసుకోవడం వలన కొరత ఉన్నట్లుగా కనిపిస్తుంది. పంట పొలానికి విడతల వారీగా వినియోగించుకునే విధానం ప్రకారం కొనుగోలు చేస్తే ఎలాంటి కొరత ఉండదనేది విశ్లేషకులు అభిప్రాయం. కౌలు రైతుల సాగు కారణంగా కాంప్లెక్స్ ఎరువులు రూ.1300 నుండి రూ.1500 వరకు ధర పలుకుతుండగా తక్కువ ధరకు యూరియా లభిస్తుండటంతో దాని వినియోగం అధికమైనట్లు భావిస్తున్నారు. ఈ విషయంపై ఎఒ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ఎరువుల దుకాణాల్లో యూరియా అధిక ధరలకు విక్రయిస్తున్న విషయాన్ని పరిశీలిస్తామని అన్నారు. త్వరలో పిఎసిఎస్ సంఘాలు, గ్రోమోర్ దుకాణాలకు యూరియా దిగుమతి కానున్నట్లు చెప్పారు.

అత్యాధునిక వైద్య సేవలతో అపోలో స్పెక్ట్రా

ప్రజాశక్తి - చీరాల

మాట్లాడుతున్న హాస్పిటల్ ఎండి డాక్టర్ రవి కిరణ్

పట్టణానికి ప్రామాణిక వైద్య సేవలు అందిస్తూ ప్రజల్లో విశ్వాసం సంపాదించుకున్న అపోలో స్పెక్ట్రా హాస్పిటల్ ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహిం చింది. హాస్పిటల్లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా హాస్పిటల్ ఎండి డాక్టర్ రవికిరణ్ మాట్లాడారు. అనుభవజ్ఞులైన వైద్యుల సేవలతో నాణ్యమైన వైద్యం అందించడమే తమ లక్ష్యం అన్నారు. ట్రామా, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, కార్డియాలజీ, న్యూరాలజీ సహా పలు విభాగాల్లో ప్రత్యేక వైద్య నిపుణులు ఇప్పటి నుంచి అందుబాటులో ఉన్నారని తెలిపారు. 10 వైద్య విభాగాల్లో నిపుణులతో కార్పొరేట్ వైద్యాన్ని అందరికీ అందుబాటులో ఉండేలా సేవలందిస్తున్నామని అన్నారు. అత్యవసర వైద్య సేవలు 24గంటలు అందిస్తున్నట్లు చెప్పారు. త్వరలో ఆరోగ్యశ్రీ సేవలు ప్రారంభించనున్నట్లు చెప్పారు. సిఎస్ఆర్‌లో భాగంగా రామపురం, వీరన్నపాలెం గ్రామాలను దత్తత తీసుకున్నట్లు తెలిపారు. ఆరోగ్య శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ నిరుపమ, డాక్టర్ గోపివర్మ, డాక్టర్ ఫణికుమార్, డాక్టర్ వంశీ, డాక్టర్ రంగనాథ్, డాక్టర్ లత, డాక్టర్ సరోజినీ నాయుడు, డాక్టర్ సజ్జు, డాక్టర్ కార్తీక్ పాల్గొన్నారు.

'ఉపాధి హామీ'లో అక్రమాలు

ప్రజాశక్తి - బల్లికురవ

మండలంలో 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ ద్వారా చేసిన పనులు గత రెండు రోజులుగా ప్రజా వేదికలో సామాజిక తనిఖీ చేస్తున్నారు. దొంగ మస్టర్లు, పనిచేసిన వారికి సక్రమంగా డబ్బులు ఇవ్వకపోవడం, పనులు చేయకుండానే చేసినట్లు రికార్డులు తారుమారు చేయడం ద్వారా రూ.లక్షల్లో లూటీ చేసినట్లు బయటపడుతోంది. ఎఫ్ఎలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఈసీ సంబంధిత అధికారులు నిబంధన లకు విరుద్ధంగా పనులు చేయించకుండానే బిల్లులు డ్రా చేసినట్లు జిల్లా అధికారులు క్షేత్రస్థాయి అధికారులను ప్రజావేదికలో నిలదీస్తున్నారు. గత రెండు రోజులుగా గ్రామాల వారీగా ఆడిట్లో గుర్తించిన అంశాలను ప్రజా వేదికలో ఫైనల్‌గా గుర్తించిన అక్రమాలను పరిశీలించి జరిగిన అవినీతికి ఆందోళన చెందుతున్నారు. కొన్ని గ్రామాల్లో స్థానిక రాజకీయ నాయకులు సిబ్బందికి సంబంధించిన వ్యక్తులు తనిఖీని నిర్వహిస్తున్న అధికారులను అడ్డుకొని బెదిరించే ప్రయత్నం చేసినట్లు చెబుతున్నారు. కొప్పెరపాలెంలో రూ.8.30 లక్షలు, కెవి పాలెంలో రూ.9.52 లక్షలు, ముక్తేశ్వరంలో రూ.34.70లక్షలు, వేమవరంలో రూ.81వేలు, గుంటుపల్లిలో రూ.63వేలు, కొనిదనలో రూ.16వేలు, అంబటిపూడిలో రూ.23.57 లక్షలు, ఉప్పమాగులూరులో రూ.39.63 లక్షలు, కొత్తూరులో రూ.21వేలు, నక్కబొక్కలపాడులో రూ.54వేలు, బల్లికురవలో రూ.98వేలు జరిగినట్లు నిర్ధారించారు. మల్లాయపాలెంలో మాజీ సర్పంచ్ బాలకృష్ణ రూ.19.91 లక్షలు అవినీతి జరిగిందని ఆరోపించగా అధికారులు లెక్కలు సరిచూసి రూ.6.63 లక్షలు అవినీతి జరిగినట్లు నిర్ధారించారు. ఇంకా విచారణ చేయాల్సిన గ్రామాలు ఉన్నాయి. కార్యక్రమంలో జిల్లా పీడీ విజయలక్ష్మి, ఎపిడి కోటయ్య నాయక్, ఎస్ఆర్పి తులసి నాయక్, ఈసీ రమాదేవి, హెచ్ఆర్, క్వాలిటీ కంట్రోల్ అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌పై దాడికి ఖండన

ప్రజాశక్తి - బాపట్ల

నిరసన తెలుపుతున్న వైసిపి నాయకులు

పులివెందులలో వైసిపి ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌పై టిడిపి నేతల దాడిని ఖండిస్తూ పట్టణంలో వైసిపి నేతలు గురువారం నిరసన తెలిపారు. పట్టణంలో చీల్ రోడ్డు సెంటర్లో పూలే విగ్రహం వద్ద నిరసన తెలిపారు. వైసిపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గవిని శ్రీనివాసరావు యాదవ్ మాట్లాడుతూ బీసీ ఓట్లతోనే అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమి, సిఎం చంద్రబాబు బీసీ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌పై ఉద్దేశపూర్వకంగా చేయించిన దాడిని ఖండిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు చల్లా రామయ్య, వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు కొక్కిలిగడ్డ చెంచయ్య, వాసుమల్ల వాసు, పీటా వేణుగోపాల్, సాయిల మురళి, బత్తుల అనీల్, పిన్నిబోయిన ప్రసాద్ యాదవ్, తన్నీరు వెంకట్రావు, నర్రా వెంకటరావు, పులి శ్రీను, జోగి రాజా, కోడూరి ప్రసాదరెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నరేంద్ర వర్మ

లేఅవుట్ల క్రమబద్ధీకరణపై అవగాహన

ప్రజాశక్తి - బాపట్ల

అనధికార లే అవుట్లలో ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం (ఎల్ఆర్ఎస్) సరళీకృత చెల్లింపు విధానం ప్రవేశపెట్టిందని శాసన సభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అనధికార లే అవుట్ల యజమానులు, ప్లాట్ల యజమానులు, లే అవుట్ల రెగ్యులరైజేషన్‌పై నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలోని అనధికార లే అవుట్లను యుద్ధ ప్రాతిపదికన గుర్తించి ఎల్ఆర్ఎస్ స్కీం నియమ నిబంధనలు యజమానులకు తెలియజేసి నూటికి నూరు శాతం రెగ్యులర్ చేయాలని సూచించారు. బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, వైస్ చైర్మన్, సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ గంగాధర్ గౌడ్, ఆర్డి డి మధు, బుడా ప్లానింగ్ ఆఫీసర్ శోభన్ బాబు, టిపిఒ ఎస్ మల్లికార్జునరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డ్రోన్ శిక్షణ అధ్యాపకులు

డ్రోన్ టెక్నాలజీపై ముగిసిన వర్క్‌షాపు

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కాలేజీలో బిటెక్ విద్యార్థులకు ఎడ్జ్ ఎఐ అండ్ యుఎవి (డ్రోన్) టెక్నాలజీపై 3రోజుల ఇంటర్ యాక్టివ్ వర్క్ షాపు విజయవంతంగా ముగిసినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు తెలిపారు. హైదరాబాద్ రామ్‌సర్ అగ్రి ఎల్ఎల్‌పి సహకారంతో మూడు రోజుల పాటు శిక్షణ ఇచ్చినట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎన్‌విడి అనిల్ కుమార్ తెలిపారు. మెకానికల్ హెచ్ఒడి లక్ష్మీతులసి, ఎం సురేష్ కుమార్, పి హరీష్, బి రవి కుమార్ పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జి ఆర్ఐగా శివరామకృష్ణ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల ఇన్‌చార్జ్ ఆర్ఐగా పి శివరామకృష్ణ గురువారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఆయన వెలటూరు విఆర్ఓగా పనిచేస్తున్నారు. కొంతకాలం భట్టిప్రోలు విఆర్ఓగా పనిచేస్తూనే ఇన్చార్జి ఆర్ఐ కూడా పనిచేసిన అనుభవం ఉంది. ఇన్చార్జి ఆర్ఐ బాధ్యతలు చేపట్టిన ఆయనను పలువురు విఆర్ఓలు అభినందించారు.

విద్యాభివృద్ధికి తోడ్పాటు

ప్రజాశక్తి - బాపట్ల

ప్రభుత్వ పాఠశాల్లో చదువుకునే విద్యార్థులకు దాతలు స్వచ్ఛందంగా సహకారం అందించి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని రోటరీ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలో రైలుపేట పార్కు వద్ద ఉన్న మున్సిపల్ పాఠశాలకు రెండు సీలింగ్ ఫ్యాన్లు, విద్యార్థులకు భోజనం ప్లేట్లు పంపిణీ చేశారు. కొత్త సుబ్బారావు, ఇ హరిబాబు, బుర్రె రామ సుబ్బారావు, తాళ్లూరి మల్లికార్జునరావు, రాజేష్, లీలావతి పాల్గొన్నారు.

పాలకవర్గం ఎన్నిక

ప్రజాశక్తి -రేపల్లె

ఇసుకపల్లి కన్స్యూమర్ కో-ఆపరేటివ్ స్టోర్ పాలకవర్గం అధ్యక్షులు దివి సీతారామయ్య, ఉపాధ్యక్షులు వంగర వెంకటేశ్వరరావు, డైరెక్టర్లు సాదు చంద్రశేఖర్, కొఠారపు రాజేశ్వరరావు, అవ్వారు వెంకట సుబ్బారావు, కొఠారపు మాధవి, అడిగోపుల శ్రీలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. అనంతరం రెవెన్యూ మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్‌ను సంఘ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో సొసైటీ మేనేజర్ శోభన్ బాబు, మాజీ డైరెక్టర్ నాంచారయ్య పాల్గొన్నారు.

'విద్యా శక్తి' కార్యక్రమం నిర్వహించం..

ప్రకటించిన ఫ్యాప్టో

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఉన్నత పాఠశాలల్లో ఇంగ్లీషు మరియు కెరియర్ గైడెన్స్ లో బేసిక్ నాలెడ్జ్‌ను పెంచడానికి సైన్సు, మ్యాథ్స్, విద్యాశక్తి అనే కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ప్రకాశం జిల్లా ఫ్యాప్టో వ్యతిరేకిస్తూ.. బహిష్కరిస్తున్నట్లు గురువారం ప్రకటించింది. విద్యా శక్తి కార్యక్రమం పూర్తిగా అయిష్టంగా అని విద్యా శాఖ కమిషనర్ తెలియజేసినప్పటికీ, జిల్లా విద్యాశాఖ అధికారులు ఈ కార్యక్రమంపై రివ్యూలు చేస్తూ ఒత్తిడి తెస్తున్నారని ఫ్యాప్టో నాయకులు ఆరోపించారు. విద్యార్థులకు సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు శారీరక, మానసిక ఉల్లాసం కోసం ఆటలకు కేటాయించి చాలిన సమయాన్ని విద్యాశక్తి అనే కార్యక్రమంతో మానసిక ఒత్తిడి కలుగజేయటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని వారు స్పష్టం చేశారు. ఉదయం నుంచి విద్యా బోధన కార్యక్రమంలో ఉండే ఉపాధ్యాయులకు ఈ ప్రక్రియతో తీవ్ర మైన ఒత్తిడికి గురి చేయటం సరైనది కాదని, ఈ కార్యక్రమాన్ని ఫ్యాప్టోగా బహిష్కరిస్తున్నట్లుగా ప్రకటించారు. ఆ మేరకు సాయంత్రం జిల్లా విద్యా శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో ఫ్యాప్టో ఛైర్మన్ ఎర్రయ్య, యుటిఎఫ్ బాధ్యులు ఎస్. రవి, ఎపిటిఎఫ్ (257) నాయకులు శ్రీనివాసరావు, ఎపిటిఎఫ్(1938) లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

అసిస్టెంట్ డైరెక్టర్‌కు అర్జీ ఇస్తున్న నాయకులు

రీసర్వే పటిష్టంగా నిర్వహించండి

జేసీలకు సూచించిన సిసిఎల్ఏ జాయింట్ సెక్రటరీ ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాల్లో చేపడుతున్న రీ సర్వే ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పటిష్టంగా నిర్వహించాలని సిసిఎల్ఎ సంయుక్త కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి సంయుక్త కలెక్టర్లకు సూచించారు. విజయవాడ సిసిఎల్ఎ కార్యాలయం నుంచి గురువారం జిల్లాల్లో చేపడుతున్న రీ సర్వే ప్రక్రియ పురోగతి, పైలెట్ గ్రామ నోటిఫికేషన్ వంటి అంశాలపై జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సిసిఎల్ఏ సంయుక్త కార్యదర్శి మాట్లాడుతూ జిల్లాల్లో చేపడుతున్న రీ సర్వే ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పటిష్టంగా నిర్వహించాలన్నారు. నిర్దేశించిన సమయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్లకు సూచించారు. ఒంగోలు కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి సంయుక్త కలెక్టర్ ఆర్ గోపాల కృష్ణ, జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి గౌస్ బాషా పాల్గొన్నారు.

22న పోస్టల్ ఏజెంట్ల ఎంపికకు ఇంటర్వ్యూ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

భారత ప్రభుత్వ తపాలా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న తపాలా జీవిత బీమా (పిఎల్ఐ) మరియు గ్రామీణ తపాల జీవిత బీమా (ఆర్ పిఎల్ఐ) పాలసీలను సేకరించుటకు ఏజెంట్లను ఎంపిక చేయుటకు వాక్-ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు ప్రకాశం జిల్లా పోస్టల్ సీనియర్ సూపరింటెండెంట్ మహమ్మద్ జాఫర్ సాదిక్ గురువారం నాడు తెలిపారు. ఇంటర్వ్యూలు ఆగస్ట్ 22వ తేదీ ఉదయం 10:00 గంటలకు, భాగ్యనగర్, రెండో లైన్ లోని ఆంజనేయ కాంప్లెక్స్ లోని తమ కార్యాలయంలో నిర్వహించబడతాయన్నారు. అభ్యర్థులు కనీసం 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, వయసు కనీసం 18 సంవత్సరాలు ఉండాలని, స్థానిక పరిచయం ఉండి, ఇన్సూరెన్స్ రంగం గురించి అవగాహన ఉన్న వారికి ప్రాధాన్యం ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. ఎంపికైన ఏజెంట్లకు వారు సేకరించిన పాలసీలపై ఆకర్షణీయమైన కమిషన్ చెల్లించబడుతుందని తెలిపారు.

చేనేతను ఆదరించటం అందరి బాధ్యత

- ఆప్కో బకాయిలు త్వరగా చెల్లించేలా చర్యలు
- చేనేత కార్మికులను సత్కరించిన జేసీ ఆర్.గోపాలకృష్ణ

చేనేత వస్త్రాలను పరిశీలిస్తున్న జెసి ఆర్.గోపాలకృష్ణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

చేనేత ఉత్పత్తులను ఆదరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం చేనేత కార్మికులతో కలెక్టరేట్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత ప్రకాశం భవనం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన ర్యాలీని డిఆర్ఓ బి.చిన ఓబులేసు ప్రారంభించి చేనేత రంగ విశిష్టతను కొనియాడారు. అనంతరం జెసి మాట్లాడుతూ స్వదేశీ ఉద్యమంలో చేనేత ఉత్పత్తులు కీలకపాత్ర పోషించాయన్నారు. కాలపరీక్షను ఎదుర్కొని నిలబడిన చేనేత రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. చారిత్రక విశిష్టత కలిగిన చేనేత తరంగాన్ని ఆదుకునేలా ప్రభుత్వం విద్యుత్, జిఎస్‌టి రాయితీతోపాటు చేనేతకారుల కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయం తీసుకుందన్నారు. చేనేత సొసైటీలకు ఆప్కో నుంచి రావాల్సిన బకాయిలు త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ సందర్భంగా చేనేత ఉత్పత్తులను సొసైటీలు విక్రయించుకునేలా అవకాశం కల్పిస్తామని ప్రకటించారు. మరో స్వాతంత్ర్య ఉద్యమంలాగా చేనేత ఉత్పత్తులను ఆదరించాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఎల్‌డిఎం రమేష్ మాట్లాడుతూ చేనేతకారులకు ముద్ర రుణాలు త్వరగా మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చేనేత, జౌళి సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు రఘునందన్ మాట్లాడుతూ జిల్లాలో 50 ఏళ్ల పైబడిన 1762 మంది చేనేత కార్మికులు నెలకు రూ.4వేలు చొప్పున ఎన్టీఆర్ పెన్షన్ కానుక పొందుతున్నట్లు వివరించారు. ముద్ర పథకంలో బ్యాంకు రుణాల కోసం 2024 - 25 సంవత్సరంలో 217 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో 27 దరఖాస్తుదారులకు రూ.26 లక్షల రుణం మంజూరు చేసినట్లు తెలిపారు. సమగ్ర చేనేత క్లస్టర్ డెవలప్‌మెంట్ పథకంలో రూ.1.20 లక్షల విలువైన వ్యక్తిగత వర్క్ షెడ్లను జిల్లాలో 20 మందికి మంజూరు చేసినట్లు వివరించారు. చేనేతకారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో జిల్లాలో అర్హులైన 659 మంది పేర్లను రాష్ట్ర కార్యాలయానికి పంపామన్నారు. ఈ సందర్భంగా ఏడుగురు చేనేతకారులను సంయుక్త కలెక్టర్ సన్మానించారు. కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ వి.భీమయ్య, డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఎ.వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ టి. వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పొగాకు రైతును ప్రభుత్వమే ఆదుకోవాలి

వైసిపి డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

రాష్ట్ర ప్రభుత్వం పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవలసిన నైతిక బాధ్యత ఉందని, తక్షణమే ప్రభుత్వ సంస్థలచే కొనుగోలు చేయించాలని వైసిపి నాయకులు డిమాండ్ చేశారు. గురువారం నాడు మాజీ మంత్రి, వైసిపి సంతనూతలపాడు నియోజకవర్గ ఇంచార్జి మేరుగ నాగార్జున, ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్త చుండూరు రవిబాబు రూరల్ మండలం త్రోవగుంటలోని పొగాకువేలం కేంద్రం-2ను పార్టీ శ్రేణులు, పొగాకు రైతులతో కలసి వేలం తీరును పరిశీలించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ఈ ఏడాది కురిసిన అధిక వర్షాలకు రైతులు పలుమార్లు పొగాకు నాటుకోవలసి వచ్చిందని, ఈ కారణంగా పెట్టుబడులు పెరిగినట్లు పేర్కొన్నారు. ఇదిలాఉండగా ఈ ఏడాది ప్రపంచ వ్యాప్తంగా అధిక మొత్తంలో సాగు అయినందున గిట్టుబాటు ధర లభించడంలేదని అధికారులు

వేలం తీరును పరిశీలిస్తున్న వైసిపి నాయకులు

రైతులను తప్పుదారి పట్టిస్తున్నట్లు ఆరోపించారు. బోర్డు అధికారులు, వ్యాపారులు కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. గతం కంటే ఈ ఏడాది 30 శాతం దిగుబడి తగ్గిందని తెలిపారు. తేమ, తదితర కారణాలు చూపి 40 నుంచి 50 శాతం పొగాకు బేళ్లు తిప్పి పంపుతున్నారని ఆరోపించారు. వేలం కేంద్రం నుంచి 4,5 సార్లు తిప్పి పంపడం వల్ల రైతులకు ఎంత మేర నష్టం వస్తుందో బోర్డు అధికారులు, కంపెనీలు గుర్తించాయా.? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత సంవత్సరం మాదిరిగా ఈ ఏడాది కూడా 'మార్కెఫెడ్', పొగాకు సమాఖ్య ను రంగంలోకి దించి పొగాకు రైతును ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క రైతు కూడా నష్టపోలేదని, గుర్తు చేశారు. రాజకీయాలు పక్కన పెట్టి తక్షణమే లోగ్రేడ్ తో సహా పొగాకు మొత్తం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షాన రైతులకు ఆత్మహత్యలే శరణ్యమన్నారు. గిట్టుబాటు ధర లభించేంత వరకు పొగాకు రైతుపక్షాన ఉండి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా వేలం నిర్వాహణాధికారితో చర్చించి రైతులకు గిట్టుబాటుధర కల్పించే విధంగా వ్యాపారులతో మాట్లాడాలని కోరారు. కార్యక్రమంలో మద్దిపాడు ఎంపిపి కోటిరెడ్డి, దుంపా చెంచిరెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ మారెళ్ల బంగారు బాబు, పోలవరపు శ్రీమన్నారాయణ, పాలడుగు రాజీవ్, మన్నే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల రక్షణ పోలీసు బాధ్యత

- వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటాం..
- ఎస్పీ తుషార్‌డూడీ

విద్యార్థినులతో మాట్లాడుతున్న ఎస్పీ తుషార్‌డూడీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఆడపిల్లలు, మహిళల రక్షణ పోలీస్ బాధ్యతని, వారిని కంటికి రెప్పలాగా పోలీస్ శాఖ కాపాడుతుందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అన్నారు. గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి బాపట్ల పట్టణంలోని భాష్యం పాఠశాల విద్యార్థులు వచ్చారు. జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి రాఖీలు కట్టారు. విద్యార్థినులు రాఖీలు కట్టడం పట్ల జిల్లా ఎస్పీ సంతోషం వ్యక్తం చేశారు. వారికి ముందస్తుగా రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల పరిస్థితి, ఏవైనా సమస్యలున్నాయా? ఎవరైనా ఆకతాయిలు వేధిస్తున్నారా? తదితర విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాఖీ పండుగ భారతీయ సంస్కృతిలో ప్రత్యేక స్థానం కలిగి ఉందన్నారు. రక్షణగా, అండగా నిలిచే సోదరుడికి రాఖీ కట్టి, క్షేమంగా, సుఖసంతోషాలతో ఉండాలని సోదరీమణులు కోరుకుంటారని వివరించారు. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని భాష్యం పాఠశాల విద్యార్థులు రాఖీ కట్టేందుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. పోలీసులకు రాఖీలు కట్టడం కేవలం సంప్రదాయానికి మాత్రమే కాకుండా, పోలీస్ శాఖపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమని తెలిపారు. మహిళల భద్రత కోసం, ఏ సమస్య వచ్చినా పోలీస్ సహాయం క్షణాల్లో పొందేందుకు 'శక్తి యాప్' రూపొందించడం జరిగిందని తెలిపారు. మహిళలకు 24/7 అందుబాటులో ఉండే శక్తి వాట్సాప్ నంబర్ 7993485111ను ఇటీవల అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. జిల్లాలోని మహిళలకు రక్షణ కల్పిస్తూ, ఈవ్ టీజింగ్‌లను అరికట్టేందుకు, మహిళలకు చట్టాలపై, వారి హక్కుల గురించి అవగాహన కల్పించేందుకు జిల్లాలో 5 శక్తి బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలు, విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏకేయూ ఆక్వా కల్చర్ విద్యార్థులకు

100 శాతం క్యాంపస్ ఎంపికలు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ఆంధ్ర కేసరి యూనివర్సిటీ (ఏకేయూ)లో ఆక్వా కల్చర్ విభాగానికి చెందిన విద్యార్థులు నూరు శాతం ప్రాంగణ ఎంపికల ద్వారా ఉద్యోగాలు పొంది విశ్వవిద్యాలయ ఖ్యాతిని పెంచారని వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, రిజిస్ట్రార్, ఆక్వా కల్చర్ హెచ్.ఓ.డి ప్రొఫెసర్ బి.హరిబాబు అన్నారు. గురువారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో 2023-25 బ్యాచ్‌లో చేరిన 9 మంది విద్యార్థులకు తాజాగా జరిగిన ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో నెల్లూరుకు చెందిన ఆల్వా మెరైన్ కంపెనీ, భీమవరంకు చెందిన రాయల్ మెరైన్ సంస్థలు ప్రాంగణంలో ఉద్యోగ నియామకాలను చేపట్టాయి. ఇందులో ఆల్వా మెరైన్ కంపెనీలో ప్రసన్న రాణి, తేజస్విని, మహి, పావని, రత్న కుమారి, జాస్మిన్, శివ కుమార్, దేవ వర ప్రసాద్‌లు సుమారు రూ 3 లక్షల వార్షిక వేతనంతో (బోర్డింగ్ అండ్ లాడ్జింగ్ కలుపుకొని) ఎంపికయ్యారు. రాయల్ మెరైన్ తరపున రంజిత్ బాబు ఉద్యోగ అవకాశం పొందాడు. కార్యక్రమంలో ఆల్వా మెరైన్ కంపెనీ ఎం.డి. సుధాకర్, హెచ్.ఆర్. హెడ్ హెచ్.సాయి ప్రసాద్ తదితరులు విద్యార్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఎంపికైన విద్యార్థులను ఏకేయూ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. నిర్మలమణి, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సోమశేఖర, మాజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజమోహన్‌రావు అభినందించారు.

ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న వీసీ